మీ ఆరోగ్యమునకు
ఉచిత సలహా
సంప్రదించండి:
ఉత్తర్ ఆయుర్వేద
ఆస్కా (ఒరిస్సా)
(ఇది ఒక సహకార సంస్థ)

Regd. No. M 1118

సంపుటం 46 సంచిక 200

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

THE LIFCO'S
GOOD ENGLISH
HOW TO MASTER IT
Containing very useful & practical tips for expressing yourself correctly in English.
Price Re. 1.25 ; By Post Rs. 2/-
LIFCO, Madras-17; M. Damodaram Co., Appah Bldgs., Madras-1; Venkatrama Co, Vijayawada & Branche's; and Higginbothams Railway Stalls.

సోమవారం 19-10-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

పంజాబ్‌లోకి దొంగచాటుగా చైనావారిచే ఆయుధాల చేరవేత

స్పితి లోయలో దురాక్రమణ ప్రమాదం

పాకిస్తాన్ విద్యార్థుల దుస్తులు: ప్రభుత్వనిర్ణయం

లాహోర్, అక్టోబరు 17: పశ్చిమ పాకిస్తాన్‌లోని పాఠశాలలోను, కళాశాలలలోను చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల వచ్చేనెల 15 వ తేదీనుంచి నిర్ణీత దుస్తులు ధరించి కళాశాలకు పోవలసి ఉంటుంది. ఆ రోజునే రాష్ట్రంలో విద్యార్థుల దుస్తులకు సంబంధించిన ఉత్తరువులు అమలులోకి వస్తాయి.

ఈ ఉత్తరువుల ప్రకారం విద్యార్థులు, పైనికులు ధరించే కోట్లు, పైజామాలు, లాగూలు కాని కొడుక్కోవాలి. విద్యార్థినులు నీలం రంగు సూలుతో కోట్లు, తెలుపు పైజామాలు, నీలంరంగు పమిటలు ధరించాలి. ఆయా కళాశాలలు తమకు తోచిన దుస్తులను నిర్ణయించేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది.

ఒళ్లు కనపడకుండా చేసేందుకు ఆడంబరాన్ని నివారించేందుకే నిర్ణీత దుస్తులను ప్రవేశపెట్టటం జరుగుతోందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెల్పారు.

సరిహద్దులో తీవ్రంగా రక్షణ ఏర్పాట్లు: ఒక రాజకీయ పక్షంపై నిఘా

జలంధర్, అక్టోబరు 18: పంజాబ్‌లోని స్పితిలోయలోకి చైనావారు దొంగతనంగా ఆయుధాలు చేరవేస్తున్నట్లు తెలియవచ్చింది. ఆ ప్రాంతంపై చైనావారు ఏ క్షణంలోనైనా దురాక్రమణ జరిపే అవకాశం వున్నందున స్పితి-టిబెట్ సరిహద్దులో రక్షణ ఏర్పాట్లను ప్రభుత్వం తీవ్రతరం చేసింది.

ఒక రాజకీయ పక్షంవారి కార్యక్రమాలపై ప్రభుత్వం నిగా వేసివుంచిందనికూడా తెలుస్తున్నది.

సల్లబతేదీన ధర్మశాలలో పంజాబ్ కొండజాతుల సలహాసంఘం వారితో ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ సరిహద్దు పరిస్థితి గురించి చర్చించారు.

స్పితిలోని 80 చదరపుమైళ్ల ప్రాంతం తమదని చైనా వాదిస్తున్నది. ఈ ఈ విషయం గురించికూడా చర్చించారు. సరిహద్దులో చేసిన చేస్తున్న రక్షణ ఏర్పాట్లువట్ల సంతృప్తి ప్రకటించారు.

ఒకరాజకీయ పార్టీపై నిఘా

లాహోల్, స్పితీలలో ఒకరాజకీయ పక్షసేవకుల కూడావుడి విపరీతంగా జరుగుతూ వుంది. వారిచర్యలపై ప్రభుత్వం ఒక కన్ను వేసివున్నది.

లాహోల్, స్పితీలలో రహదారులు, పర్యాటకసౌకర్యాలు పెంచటానే అభివృద్ధి పరచడానికికూడా చర్యలు తీసుకొంటున్నారు. ఈ రెండులోయలలో అభివృద్ధి కార్యక్రమాలకు మూడవ తృతీయ పంచవర్షీ ప్రణాళికకింద మూడుకోట్ల రూపాయలు వ్యయపరచేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

బండి పట్టాలకు పర్మిట్లు

ప్రభుత్వం కొత్త ఉత్తర్వు

హైదరాబాద్, అక్టోబరు 18: బస్సు పట్టాలకు, ఇరుసులకు కావలసిన పర్మిట్ల విషయంలో నిఘాస్సులు చేపే అధికారాన్ని సహకార సంఘాల అధ్యక్షులకు, పంచాయితీ సంఘాల అధ్యక్షులకూ ప్రభుత్వంవారు ఇచ్చారు.

అయితే పట్టాలకు పర్మిట్లు ఇచ్చే అధికారం వారికి ఆ అధికారం వ్యవసాయశాఖ తాలూకు ఆఫీసర్లకు మాత్రమే వుంది.

నేతాజీని గూర్చి సమగ్ర విచారణ

జపాన్ ప్రభుత్వానికి శ్రీ సమర్ గుహ విజ్ఞప్తి

టోక్యో, అక్టోబరు 17: నేతాజీ సుభాస్ చంద్రబోస్ బ్రతికి ఉన్నారా, మరణించారా అన్న సమస్యపై సమగ్రవిచారణ జరిపించలసిందిగా ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ సమర్ గుహ నేడు జపాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీగుహ అఖిల టిబెట్ మహాబోధి కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. టిబెట్‌లో చైనా చర్యలకు వ్యతిరేకంగా ఆసియా దేశాల ప్రజల అభిప్రాయాన్ని సమీకరించడానికి ఆయన ప్రస్తుతం పర్యటిస్తున్నారు.

నేతాజీ బోస్ మరణించారని భారత ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినా ఈ విషయాన్ని పరిశీలించిన విచారణ సంఘసభ్యులలో ఒకరు (నేతాజీ సోదరుడు) భిన్నాభిప్రాయం వెల్లడించారనీ, అందువల్ల ప్రభుత్వానికి పేదికపూర్తిగా ఆమోదింపబడలేదనీ శ్రీగుహ చెప్పారు.

సరిహద్దు తగాదా రాయబారాలద్వారా పరిష్కరించాలని చైనా నాయకుల కోరిక

పెకింగు చర్చలుగురించి వ్యాఖ్యానిస్తూ కమ్యూనిస్టుపార్టీకార్యదర్శి శ్రీ ఘోష్ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 18: చైనా భారతదేశాలమధ్య ఏర్పడిన సరిహద్దు తగాదాను రాయబారాలద్వారా సాధ్యమైనంత త్వరలో పరిష్కరించుకోవాలనే పెకింగులో తాను కలుసుకొన్న వారందరు కోరుతున్నారని భారతకమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్ ఘోష్ ఈ వేళ చెప్పారు.

చైనా పీపుల్స్ రిపబ్లిక్ పదవవార్షికోత్సవాలలో పాల్గొన్న భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి వర్గానికి శ్రీ ఘోష్ నాయకత్వం వహించారు. ఆయన పెకింగు నుంచి మాస్కో వెళ్ళి, మాస్కో నుంచి విమానంలో నేడు ఇక్కడికి తిరిగివచ్చారు.

వైద్యులచేత పరీక్ష చేయించుకోవడానికి మాత్రమే తాను మాస్కో వెళ్ళినట్లు శ్రీ ఘోష్ చెప్పారు.

చైనా నాయకులతో సమావేశాలు గురించి పాలమ్ విమానాశ్రయంలో పత్రికా విలేఖరులు ప్రశ్నించగా శ్రీ ఘోష్ ఇలా చెప్పారు: "చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ మావో జేటుంగ్, చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ లియుషావోచీ, చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై ముగ్గురువారు అందరిని కలుసుకొన్నాము.

"మేము పెకింగులో కలుసుకొన్న ప్రతి ఒక్కరుకూడా ఈ వివాదాన్ని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని ఇందుకు ఈ ఉభయ దేశాలమధ్య రాయబారాలు ప్రారంభించ కావాలని కోరుతున్నారు. ప్రస్తుతానికి నేను చెప్పదలచుకొన్నది ఇదే."

వైద్యపరీక్షకోసం మాత్రమే మాస్కో వెళ్ళినట్లు ఆయనచెప్పినా విలేఖరులు తిరిగి తిరిగి ప్రశ్నించారు.

"చైనా, భారతదేశాల సరిహద్దు వివాదం గురించి సోవియెట్ నాయకులు కొందరితో ఇష్టాగోష్ఠి చర్చలు జరిపి"నట్లు శ్రీ ఘోష్ చెప్పారు.

"ఈ వివాదం పరిష్కారం కావాలనే సోవియెట్ నాయకులుకూడా కోరుతున్నా"రని ఆయన అన్నారు.

చైనా రాయబారాలు ప్రారంభిస్తుందా?

భారతదేశంతో రాయబారాలు ప్రారంభించడానికి చైనా పూనుకొంటుంది అని విలేఖరులు ప్రశ్నించారు.

"రాయబారాలు ప్రారంభించడం మున్నగు విషయాలు గురించి ఉభయ దేశాలు ప్రభుత్వాలు చర్చలు జరిపవలసి ఉన్నది. ఈలాంటి విషయాలు గురించి చర్చించేది మాతోకాదు" అని శ్రీ ఘోష్ అన్నారు.

ప్రశ్న: అయితే ఇందుకు (రాయబారాలు ప్రారంభించడానికి) ఎవరు పూనుకొంటారు?

శ్రీ ఘోష్: నాకు ఎలా తెలుస్తుంది? ఈ రాయబారాల విషయంలో ఉభయ దేశాలు ప్రభుత్వాల మధ్య చాలానే ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచినవని, పెకింగులోని భారతి రాయబారికి ఆ విషయం తెలుసునని శ్రీ ఘోష్ వివరించారు.

ఈ రాయబారాలు త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉన్నదా అని విలేఖరులు ప్రశ్నించగా "నేను ఎప్పుడూ ఆశాభావంతోనే ఉన్నా"నని శ్రీ ఘోష్ అన్నారు.

కాశీలో శ్రీరామతారక ఆంధ్రాశ్రమం నిర్మించే కృషి

కాశీ, అక్టోబరు 17: విజయదశమి నాడు కాశీలోని ఆంధ్రులు శ్రీ దల్లా లక్ష్మణశాస్త్రి అధ్యక్షతన సమావేశమై శ్రీ రామతారక ఆంధ్రాశ్రమం నిర్మాణం సంగతిని చర్చించారు. విజయవాడ కనకదుర్గ కొండమీద ఉండే శ్రీ రామభిక్షేంద్ర స్వాములవారు కాశీలో ఈ ఆశ్రమం నిర్మాణానికి 1200 చదరపు గజాల స్థలాన్నిరు 12,000 లకు కొన్నసంగతి తెలిసినదే. అస్థలం కేదారేశ్వరాలయానికీ, శృంగారీ మఠానికీ గంగానదికీ చాలా దగ్గరలో ఉన్నది. ఆశ్రమం నిర్మాణానికి సుమారు రు 8 లక్షలు అవుతుందని అంచనా. నవంబరు 12 తేదీన ఆశ్రమం భవనానికి శంకుస్థాపన చెయ్యడానికి ఆంగీకరించినందుకు ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ సిరికి కృతజ్ఞత చెబుతూ విజయదశమినాటి సమావేశంలో ఒక తీర్మానం చేశారు. ఆశ్రమం నిర్మాణకృషిలో సహకరించవలసినదిగా కాశీ ఆంధ్రులూ తదితరులూ స్వామీజీ విజ్ఞప్తిచేశారు. కాశీ ఆంధ్రసంఘం అధ్యక్షుడు ఆచార్య శ్రీ జి. శేషగిరిరావు వందన సమర్పణచేశారు. (స్వ. వి.)

భాయీ సాబ్

"మీ యజమానికి ఎవరు అత్యంత సన్నిహితులో కొంచెం చెబుతారా? మా మేనల్లుడికి ఇక్కడ ఉద్యోగం వేయిద్దామని చూస్తున్నాను."

హైదరాబాద్, అక్టోబరు 18: ఢిల్లీలో జరుగనున్న గవర్నర్ల సమావేశమునకు హాజరయే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నేడు ప్రయాణమైనారు. కాశీ ఆంధ్రసంఘం అధ్యక్షుడు ఆచార్య శ్రీ జి. శేషగిరిరావు వెళ్ళారు. తిరిగి గవర్నరు అక్టోబరు 31 నాటికి రాజధాని చేరుకుంటారు.

జనవరి నెలాఖరున కేరళలో ఎన్నికలు

డా॥ రామకృష్ణరావు [illegible]

మదురై, అక్టోబరు 18: కేరళలో 19[illegible] జనవరి చివరి వారంలోగాని, ఫిబ్రవరి మొదటి వారంలోగాని ఎన్నికలు జరుగవచ్చునని, కుట్టినాడ్‌లో కోతలు పూర్తికావడంకోసం మార్చి మాసాంతంవరకు వీటిని వాయిదా వేయనవసరం లేదనీ ఆ రాష్ట్ర గవర్నర్ డా॥ బి. రామకృష్ణరావు నేడు ఇక్కడ విమానాశ్రయంలో పి. టి. ఐ. విలేఖరికి తెల్పారు.

అయితే శిబిరాలకు ఉత్సవాలను పురస్కరించుకొని ఎన్నికల నిర్వహణలో పర్యటనాటు చేసుకోవచ్చునని ఆయన అన్నారు.

డా॥ రామకృష్ణరావు కొన్ని రోజులపాటు తిరుపతిలో గడిపి మద్రాసు మీదుగా తిరువేంద్రంకు తిరిగి వెడుతున్నారు. కేరళలో రాష్ట్రపతి పరిపాలన ఏర్పడిన తరువాత శాంతిభద్రతలు అభివృద్ధి చెందలేదని కమ్యూనిస్టుపార్టీ చేసిన ప్రకటనను ప్రస్తావించి, చెదురుగా ఒకటో రెండో సంఘర్షణలు కలిగినట్లు తప్ప, పెద్ద పెద్ద తగాదాలు జరిగినట్లు తమకు వార్తలు చేరలేదనీ, దౌర్జన్యం విరుచుకుంటూ పొడసూపినా దానిని అణచివేయడానికి పోలీసువర్గాలన్నింటినీ ఉపయోగించుకోవటం అరుగుతోందనీ ఆయన చెప్పారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు పటిష్ఠపరచే నిమిత్తం ఎన్నికలు వాయిదా వేయాలని కమ్యూనిస్టుపార్టి చేసిన హెచ్చరికనుగూర్చి అడుగగా, ఎన్నికలు వాయిదా వేయవలసిన పరిస్థితులు ఏమీలేవని తాము అనుకుంటున్నట్లు గవర్నరు తెల్పారు. ఇటీవల ఒక సంఘాన్ని నియమించటం, విద్యాపట్టాన్ని సవరించే అవకాశాన్ని సూచిస్తోందా? అని అడుగగా ఆయన ఇలా అన్నారు. "విద్యాపట్టాన్ని సవరించటం అంటూ ఉండదు. అయితే ఎలాంటి చిక్కులు లేకుండా దీనిని అమలుచేయడానికి, వివిధపక్షాల మన్యతయోగ్య కుదిర్చేందుకు నేను ప్రయత్నిస్తున్నాను. ఈ పక్షాలతో జరిపిన ప్రాథమిక చర్చలవల్ల, చటంలో వివాదాస్పదమైన కొన్ని నిబంధనలపై అందరికీ అంగీకారయోగ్యమైన పరిష్కారానికివచ్చే అవకాశం కనిపించింది. అంతేకుమించి, ప్రస్తుతచట్టంలో ముఖ్యమైన మార్పులు కాని, పెద్దమార్పులు గానిచేసే ఆలోచన ఏమీలేదు."

డా॥ రామకృష్ణరావు తిరుపతిలో ఉండగా ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలాఉన్నాయనీ, మధ్యంతరం ఎన్నికల ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయనీ ప్రధానమంత్రి అడిగారనీ, పరిస్థితులు ఇప్పుడు మామూలు స్థాయికి వస్తున్నాయని తాము చెప్పామనీ ఆయన అన్నారు.

ఆయుర్వేదం పరిశోధన

అభివృద్ధికి కేంద్రమండలి నిర్మాణం

న్యూఢిల్లీ, అక్టోబరు 17: భారత ప్రభుత్వం కేంద్ర ఆయుర్వేద పరిశోధనమండలిని ఏర్పాటుచేసినట్లు నేడు అధికారికంగా ప్రకటించారు. ఈమండలి ఆరోగ్యశాఖ అధికారానికి లోబడి పనిచేస్తుంది.

తాదుగుగ పేర్కొన్న వారు కేంద్రమండలిలో ఉంటారు: భారతప్రభుత్వ ఆరోగ్యశాఖమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ (అధ్యక్షుడు); ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ బి. కె. బి. పిళ్ళై (ఉపాధ్యక్షుడు); భారతవైద్య పరిశోధన మండలి డైరెక్టరు డాక్టర్ సి. జి. పండిత్, పండితరామప్రసాద్ శర్మ, డాక్టర్ ఎమ్. బి. రాఘవన్, డాక్టర్ పి. ఎమ్. మెహతా, శ్రీ ఎ. ఎన్. జామ్ జోషి, వైద్య బి. బి. గోఖలే, కవిరాజ్ ఆచార్య రాధ రాయ్, డాక్టర్ కలాది కె. పరమేశ్వరన్ పిళ్ళై, శ్రీ డి. ఎ. కులకర్ణి, (సభ్యులు). డాక్టర్ సి. ద్వారకానాథ్ (సభ్యుడు—కార్యదర్శి).

దేశంలో ఆయుర్వేదానికి ప్రస్తుతం ఉన్న స్థానాన్ని అంచనా వేయడానికి ఆరోగ్యశాఖ ఇటీవల నియమించిన సంఘం సిఫార్సులకు అనుగుణంగా ఈ మండలి ఏర్పాటుచేయడం జరిగింది.

ఆయుర్వేదంలో పరిశోధన ప్రోత్సహించే విషయంలోను, కేంద్రప్రభుత్వ పథకాలక్రింద పరిశోధన పాగిస్తున్న సంస్థలకు కేంద్రం అందజేసే ఆర్థిక సహాయం విషయంలోను అనుసరించవలసిన విధానంగురించి కేంద్రమండలి భారతి ప్రభుత్వానికి సలహా ఇస్తుంది.

బంగారు పతకాలు

బిర్లా పరిశోధన సంస్థ ఏర్పాటు

పిలానీ, అక్టోబరు 18: బిర్లా పరిశోధన సంస్థ ఏర్పాటు చేసిన బంగారు పతకాలు ఈ సంవత్సరం ఇద్దరికి లభించాయి. వీరిలో ఒకరు ఆచార్య శ్రీ ఎ. ఎన్. ఝా. మరొకరు శ్రీ ఎ. ఎన్. ఝా. వీరిద్దరూ ఒకే పేరుగలవారు. ఆచార్య ఎ. ఎన్. ఝా ఆంగ్ల సాహిత్యంలో పరిశోధన చేసినందుకు, శ్రీ ఎ. ఎన్. ఝా రసాయనశాస్త్రంలో పరిశోధన చేసినందుకు పతకాలు పొందారు.

జంటనగరాలకు బియ్యం సరఫరా

విజయవాడలో 5,716 టన్నుల సేకరణ

(ఆంధ్రపత్రిక విశేష వార్త)

విజయవాడ, అక్టోబరు 18: హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలకు సరఫరా చేసే నిమిత్తం ఆగస్టు 1 నుంచి ఈనెల 15 వ తేదీవరకు ఇక్కడి సివిల్ సప్లయిస్ డెప్యూటీ డైరెక్టరు శ్రీ సి. పి. రెడ్డి మిల్లు యజమానులు వద్దనుంచి 5,716 టన్నుల బియ్యం సేకరించారు.

ఈ ఏడాది నవంబరు నెల ఆఖరిలోగా పదివేల టన్నులు బియ్యం నిశ్చయంగా అందజేయగలమని మిల్లు యజమానులు లోగడ ప్రభుత్వానికి హామీ ఇచ్చి ఉన్నారు.

తితిమ్మా 4,284 టన్నుల బియ్యం కూడా సేకరించడానికి ఇక్కడి అధికారులు వారితో సంప్రతింపులు జరుపుతున్నారు. ఈ మొత్తం ఏలాంటి చిక్కులు లేకుండా సేకరించడం సాధ్యమని అధికారులు విశ్వసిస్తున్నారు.

ఇరాక్, అరబ్ రిపబ్లిక్‌లకు భారత ప్రధాని నెహ్రూచే రాజీ

బాగ్దాద్ వర్గాల ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబరు 17: సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ అధ్యక్షతన వలబర్ లో న్యూఢిల్లీ సమావేశమవుతున్న అరబ్ రిపబ్లిక్‌కు - ఇరాక్ మధ్య ఉద్రిక్తతతగ్గించేందుకు భారతప్రధాని నెహ్రూ తన పలుకుబడిని వినియోగించి కృషి చెయ్యగలరని ఇరాక్ ఆశిస్తున్నట్లు బాగ్దాద్ నుంచి విశ్వసనీయమైన వార్తలు చేరినవి.

అరబ్ రేడియోలలోను, పత్రికల ద్వారాను జరుగుతున్న ఆరోపణలను, ప్రత్యారోపణలను నిలిపివేయడం విషయమై నాజర్‌తో నెహ్రూ చర్చించవలెనని ఇరాక్ ప్రజలు అభిప్రాయపడుతున్నారట.

ఇరాక్ సరిహద్దున 10 వేల సైన్యం

బీరూట్, అక్టోబరు 18: ఇరాక్ సరిహద్దులో డీర్ ఎజర్ వద్ద 10 వేలమంది సిరియా సైనికులను సంయుక్త అరబ్ రిపబ్లిక్ సమీకరించి ఉంచినట్లు తెలుస్తున్నది. కాయిం హత్యకు జరిగిన ప్రయత్నంలో నాజర్‌కు హస్తమున్నదని బాగ్దాద్ ఆరోపించింది.

జోర్డాన్ దళాల తరలింపు

జోర్డాన్ దళాలుకూడా ముందు జాగ్రత్తకోసం ఇరాక్ సరిహద్దుకు వెళ్ళినట్లు తెలుస్తున్నది.

కాయిం హత్యకు ప్రయత్నించారన్న ఆరోపణపై కొందరిని అరెస్టు చేశారు. ఒక సిరియన్‌ను కూడా నిర్బంధంలో వుంచినట్లు తెలుస్తున్నది.

ఇజ్రాయిల్ సరిహద్దులో కూడా, ముందు జాగ్రత్తకోసం అరబ్ రిపబ్లిక్ తన దళాలను సమీకరించినట్లు కయిరోలోని ఒక పత్రిక ప్రకటించింది.

చోయు శిఖరారోహణకు వెళ్లిన స్త్రీల జట్టులో నలుగురి దుర్మరణం

ఖట్మాండూ, అక్టోబరు 17: చోయు అనే 26,750 అడుగుల ఎత్తుకల హిమాలయ శిఖరాన్ని ఆరోహించడానికి ప్రయత్నిస్తున్న మహిళల బృందం నాయకురాలు శ్రీమతి ఎమ్. ఐ. క్లాడేక్లోగన్ (ఫ్రాన్సు) మరి ముగ్గురు మంచు తుపానుకు గురై దుర్మరణం చెందినట్లు ఇక్కడి విదేశాంగ శాఖ కార్యాలయానికి వార్త చేరింది.

పర్వత శిఖరారోహణలో చివరి ఘటంలోవుండగా ఈ దుస్సంఘటన జరిగింది. 28 వేల అడుగుల ఎత్తులో ఆరోహకారాండ్రు వున్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది. క్లాడేవాన్ డెస్ అనే బెల్జియన్ యువతి, ఇద్దరు షెర్పాలు మృతి చెందారు. అంతటతో ఆరోహణయత్నాని విరమించారు.

మహిళా బృందంలో వివిధ దేశాలకు చెందిన 12 మంది మహిళలు కలరు. ప్రపంచంలోకెల్ల ఎత్తయిన శిఖరాలలో ఆరవదైనచోయుపై విజయం సాధించడానికి ఆగస్టు 21 వ తేదీన వీరు ఖట్మాండూ నుంచి బయలుదేరారు. వీరిలో ముగ్గురు భారతీయులు, శ్రీమతులు పేమ్ పెమ్, మామా, డోరూలు (వీరు ఎవెరెస్ట్‌నిజేతి టెన్సింగ్ కుమార్తెలు, మేనకోడలు) నురక్షితంగా వున్నారు: ఇంకా వీరి బృందంలో బ్రిటిషు యువతులు ముగ్గురు, ఫ్రెంచి యువతులు నలుగురు, బెల్జియన్, స్విట్జర్లాండులకు చెందిన ఇద్దరు కలరు.

ఆరోగ్యం కొద్దిగా తేరినమంచుకొండ విరిగిపడిందని, పర్వతారోహణబృందం వెంటవున్న ఇద్దరు షెర్పాలు ప్రమాదంలో చిక్కుకొన్నారని మొదట వార్త చేరింది. ఆ తర్వాతి వచ్చిన వార్తలో సుంగ్ అనే షెర్పా మరణించినట్లు వుంది.

ఈరోజు విదేశాంగశాఖ కార్యాలయానికి చేరినవార్త మరిముగ్గురు-బృందం వాయకురాలు.

ఆమె సహచరి, ఒక షెర్పా మరణించినట్లు విశదం చేసింది. మొత్తం నలుగురు దుర్మరణం పాలైనారు.

క్లాడే కోగన్, క్లాడె వాండెస్‌లు, షెర్పా అంగ్నోర్బూ అక్టోబరు 1 వ తేదీన మూడవశిఖరం పదవి ఎత్తుకువెళ్ళినట్లు శిబిరం స్థాపించినట్లు ఊహిస్తున్నారు. వారివెంటవెళ్ళిన షెర్పాసింగ్ బహుశా మరణించి ఉంటుందనుకొంటున్నారు.

అప్పుడే చోయుపై పెనుగాలులు గంటలకు 100 మైళ్ళవేగంతో వీచినవి. వారంపై ఆ మంచు తుపాను గాలులు వీచినవట.

ఒక అన్వేషణ బృందం అక్టోబరు 10 వ తేదీన కాని బాల్టన శిఖరాన్ని చేరుకోలేకపోయింది. అప్పటికి శిఖరం మామూలుపాలు లేకుండా నిర్మలమైపోయింది. క్లాడేకోగన్ కాని, క్లాడే వాన్ డెస్ కాని, షెర్పా అంగ్నోర్బూ కాని ఎంత గాలించినా కన్పించలేదు.

మృతుల బంధువులకు నేపాల్ ప్రభుత్వం సంతాప సందేశం పంపింది.

చోయు శిఖరాన్ని ఇంతవరకు రెండుజట్లే ఆరోహించినవి. 1954 లో ఆస్ట్రియనులు, 1958 లో భారతీయులు చోయుపైవిజయం సాధించారు.

భర్తవలె దుర్మరణం

శిఖరారోహణలో మృతి చెందిన శ్రీమతి కోగన్ (నాయకురాలు) 89 సంవత్సరాల వయసుకల వితంతువు. పర్వతారోహణలో ప్రపంచ స్త్రీలలో ఈమెదే ప్రథమస్థానం. యూరప్‌లోని దాదాపు ప్రతిపర్వతాన్ని ఈమె ఆరోహించింది. 1956 లో 24 వేల అడుగుల ఎత్తుగల జేమ్‌హుమల్ శిఖరాన్ని ఆరోహించింది.

ఏడు సంవత్సరాలక్రితం కోగన్ భర్త ఆర్జెంటీనాలో పర్వతారోహణలో ప్రమాదానికిగురై దుర్మరణం పాలైనారు.

నేపాల్‌లోని హిమాలయ పర్వతపంక్తిలో జరిగిన అతిఘోరమైన ఘటనలలో ఒకటిగా ఇప్పటి దుర్ఘటనను పేర్కొంటున్నారు.

చైనా అహంకారాన్ని సహించేది లేదు

కృష్ణమీనన్ స్పష్టీకరణ

న్యూయార్క్, అక్టోబరు 18: చైనా అహంకారాన్ని భారతదేశం సహించదని, బెదరింపులకు లొంగమని భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ పేర్కొన్నారు.

టెలివిజన్‌లో ఆయనగోష్ఠి జరుపుతూ గత రెండుమూడు సంవత్సరాలుగా చైనాదేశంలోని మార్పుల దృష్ట్యా నేమో చాలాకరుకైన భాష ఉపయోగిస్తున్నదని అటువంటి వైఖరికి తగు సమాధానం అవసరమై ఉంటుందని అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: మేము మా భూభాగంలో ఏదీ వదలబోము; చైనావారి కోర్కెలలో దేనికీ తలవొగ్గము. అయితే 650 కోట్ల ప్రజలతో స్నేహంగాతప్ప వేరొకవిధంగా అనివుండలేకూడా భావిస్తున్నాము.

"ఆర్థిక విషయాలలో చైనాతో మాకు ఘర్షణలేదు, చైనా దిగ్బంధనలో వుండడము వారి యువకులు దర్పంతో వుండడము చైనా చర్యలకు కారణాలు. చైనావారు తమను అగౌరవపరచని ప్రజలపైమాత్రం కౌలుజారలేదని చెప్పదలచాము.

పోవలిసు ఆర్థిక వ్యవస్థను సెలవొల్పడం ద్వారా కాక వేరేవిధంగా రాజకీయ ప్రజాస్వామ్యం స్థాపించడం సాధ్యం కాదని భారతి ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నది. ఏ ఆర్థిక వ్యవస్థలో చైనా కంత నిర్బంధం తప్పదు.

ప్రతిదేశము తనకుతగిన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకొనే స్వేచ్ఛ పొంది వుండాలి. భారత్‌లో కమ్యూనిజమ్ పోటీచేసే ప్రసక్తిలేదు. మా దేశంలో కమ్యూనిస్టు పార్టీ వున్నది. దానికి మెజారిటీలేదు.

"మా ప్రజలకు కమ్యూనిజం కావలంటే అది సాధించుకోవలసింది వారే అన్నులకు ప్రమేయంలేదు. పార్లమెంటరీ పద్ధతి ద్వారా వారు కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని నెలకొల్పుకొంటే పార్లమెంటరీ వ్యవస్థను మేము నిర్మూలిస్తే తప్ప, కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని మేము ఆమోదించక తప్పదు. అయితే ఆ కమ్యూనిజం వేరొకవిధమైనది.

శాంతియుత సహజీవనం ఒకరాజ్యం ఇతర రాజ్యాలపై పెత్తనం వహించడానికి తంత్రమని భారత్ భావించడంలేదు.

చెన్‌యి వివరణ

హాంగ్ కాంగ్, అక్టోబరు 17: చైనా పొరుగు దేశాలతోను, ప్రపంచ రాజ్యాలతోను శాంతియుతమైన సహజీవనాన్ని కోరుతున్నదని చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యి పేర్కొన్నారు.

ఒక విందులో ఆయన ప్రసంగిస్తూ చైనా సరిహద్దు సమస్యల ఆగ్నేయ ఆసియా రాజ్యాలతో శాంతియుత సహజీవనాన్ని విశేషించి చైనా కోరుతున్నదన్నారు. వివిధ దేశాలమధ్య వివాదాలను శాంతిమార్గంలో పరిష్కరించడం సుమ్యాటికి సాధ్యమన్నారు. శాంతంగా సమస్యలు పరిష్కరించుకోకపోతే ఇంపీరియలిస్టులు బలపడడం తథ్యమన్నారు.

డీసెల్ ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లకు
పెర్కిన్స్, లేలాండు, కెంజి, ఫోర్డు, మెడోస్ డీసెల్ ఇంజన్ పంపులు ట్రాక్టర్ల పంపులు, పవర్ స్టీరింగ్, పొరబాటిల్స్ రీకండిషనింగ్, అధునిక యంత్ర పరికరాలతో అనుభవము కల ఆటో మొబైల్ ఇంజనీరు పర్యవేక్షణక్రింద పదుపుబడుతున్న ఒకే ఒక సంస్థ.
దుర్గా డీసెల్ హౌస్, (రిజిస్టర్డ్)
గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2.
FLOODLIGHT

క్కని నలహా: మీ వ్యాపారం అభివృద్ధి కెందేందుకు యీ మహత్తర అవకాశమును విడువకండి. నలహాకు మమ్ము సంప్రదించండి. Ajanta Art Calendar Mfg. Co. P. B. No. 255, 7, Godown Street. Madras-1.

ఒంగోలు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనినిచేయుటకుగాను సీలువేసిన టెండర్లు 28-10-59 తేది సాయంత్రము 5-0 గంటలవరకు మునిసిపల్ కమీషనరుగారిచే తీసుకొనబడును. సదరు టెండర్లు తేది29-10-59 సాయంత్రము 4-30 గంటలకు తెరువబడును. టెండరుదారుడు సదరు డిపాజిట్టు కట్టిన రసీదు టెండరు ఫారముతో కలిపి దాఖలుచేయవలయును. టెండరు ఫారములు మరి వగైరా మునిసిపల్ ఆఫీసు లో రు. 2-00 లు జమకట్టి పొందవలయును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

1. ఒంగోలు మునిసిపాలిటీలో కూరగాయల మార్కెట్టు, స్టాల్సు కట్టుట.

ఎస్టిమేటు మొత్తము :	రు. 50,000
పరావర్తు :	రు. 2500

మునిసిపల్ కమీషనరు.

ఆంధ్రరాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘము

10-2-2 ఎ.సి. గార్డ్సు, హైదరాబాదు (దక్కన్)

స్వచ్ఛంద సేవా సంస్థలకు విరాళములు

స్త్రీలు, పిల్లలు, బాలవేరస్థులు, వికలాంగులు, అశక్తులు, అనాథస్త్రీలు, అనాథబాలబాలికలు, అనంతర రక్షణ అవసరమైనవారు-వీరియొక్క సంక్షేమము కొఱకు కృషి చేయుచున్న స్వచ్ఛంద సంస్థలు ధనసహాయమునకై దరఖాస్తులు పెట్టుకొనవచ్చును.

సంస్థలు దిగువ నుదహరించిన తరగతులుగా విభజింపబడినవి.

1. పది సంవత్సరములు క్రితము స్థాపింపబడినవి.
2. 5 పంలో క్రితము స్థాపింపబడినవి.
3. కేంద్ర సాంఘిక సంక్షేమ సమితి వారిచే ప్రత్యేక కార్యక్రమములుగా నిర్ణయింపబడిన అశక్తులు, వికలాంగులు, అనంతర రక్షణ పోషణ కొఱకు నివారు వీరి సంక్షేమమునకై స్థాపింపబడినవి.
4. క్రొత్తగా ప్రారంభించబడినవి.
5. ఉద్యోగస్థులైన స్త్రీలకు వసతి గృహములు.

1, 2 తరగతి సంస్థలు 'ఏ' ఫారము మీదను, 3 వ తరగతి సంస్థలు 'బి' ఫారము మీదను, 4 వ తరగతి సంస్థలు స్పెషలు ఫారముమీద దరఖాస్తు చేయవలెను. 1, 2, 3, 4 తరగతిలోని సంస్థలు ఒక సంవత్సరము గ్రాంటు కొఱకు (ప్రియలు 1960 నుంచి మార్చి 1961 వరకు) 5 వ తరగతిలోని సంస్థలు ఒక సంవత్సరము 8 నెలల (జనవరి 1960 నుంచి మార్చి 1961 వరకు) గ్రాంటు దరఖాస్తులు పంపవలెను.

1, 2 తరగతులలోని సంస్థలు రు. 10,000/-మించని గ్రాంటుకొఱకు, 3, 4 తరగతులలోని సంస్థలు రు. 5000 మించని గ్రాంటుకొరకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును. 5 వ తరగతిలోని సంస్థలు ఒక సంవత్సరమునకు రు. 15,000/- మించని గ్రాంటుకొఱకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

దరఖాస్తులు 3 కాపీలు తీసి, ఒక కాపీ కేంద్ర సాంఘిక సంక్షేమ సమితి, న్యూఢిల్లీ వారికి, రెండు కాపీలు రాష్ట్ర సమితి కార్యాలయమునకు పంపవలయును) దరఖాస్తుతోపాటు 3 సంవత్సరముల నిర్వాహక నివేదికలు, ఆడిట్ చేసిన లెక్కలపట్టీలు జతపరచి పంపవలెను. వివరములు పూర్తిగాలేని దరఖాస్తులు, రిజిష్టరుకాని సంస్థల దరఖాస్తులు పరిశీలింపబడవు.

దరఖాస్తులు నవంబరు 10 వ తేదీ, 1959 లోగా రాష్ట్రసమితి కార్యాలయమునకు పంపవలయును.

ఏ. శ్యామలాదేవి,
అధ్యక్షురాలు.

టెండరు నోటీసు

నెం. 6/59-60.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్

. ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు శ్రీ నాగార్జున సాగర్ కుడికాలువ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరువారిచే (హిల్ కాలనీ - విజయపురి నార్తు) వారి ఆఫీసునందు తేది 10-11-59 సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును.

వరుస నెం.	పని పేరు.	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు.	సెక్యూరిటీ డిపాజిట్టు.	కాల పరిమితి.
1.	నాగార్జునసాగరుకు డికాల్వ 18408 నుండి 19893 మధ్య నున్న రాంపును "రిగ్రేడింగు" చేయుట,	రు. 3500	రు. 3500	2 నెలలు
2.	నాగార్జున సాగరు కుడి కాల్వను 21593' నుండి 22033 వరకు త్రవ్వుట.	రు. 12500	రు. 12500	12 నెలలు
3.	నాగార్జున సాగరు కుడి కాల్వను మై॥ 43/4 నుండి 44/0 వరకు త్రవ్వుట.	రు. 4500	రు. 4500	12 నెలలు

2. ఒక్కొక్క పనికి టెండరు ఫారము ఖరీదు నేల్సుటాక్సుతో సహా రు. 8-16 (ఎనిమిదిరూపాయల పదునారు పయసా పైసలు.)

3. టెండరు ఫారములకు దరఖాస్తు తేది 26-10-59 లోపుగా పంపవలెను.

4. టెండరు ఫారములు తేది 29-10-59 తరువాత యివ్వబడును.

5. కంట్రాక్టు ఫారము - లంప్‌సమ్.

6. టెండరు ఫారముల ఖరీదు శ్రీ పే - అండ్ అక్కౌంటు ఆఫీసరు నెం. 3 విజయపురి నార్తువారి పేర చెల్లించి సదరు డ్రాఫ్టు టెండరు ఫారముల దరఖాస్తులతో పంపవలయును.

విజయపురి నార్తు, తేది 8-10-59.

(సం) ఎం. ఎ. రహమాన్,
సూపరింటెండింగు యింజనీరు.

(టి. సి. యస్.) నాగార్జున సాగరు కుడికాల్వ సర్కిలు.

ప్రకటన

ఎడ్లపల్లి గ్రామకాపురస్తులు, మాజేటి పుల్లయ్య యీయన భార్య సీతారాజమ్మల తాలూకు ఎడ్లపల్లి గ్రామములోని యావత్తు స్థిరాస్తులను మీము క్రయమును పొంది వారు లోకులకు యివ్వవలసిన ఋణములను ఉదహరించుకొని విక్రయ దస్తావేజులు వ్రాయించుకొని రిజిష్టరు చేయించుకొనదలచినాము. కనుక సదరు విషయములో ఎవరి కైనా ఆక్షేపణలున్నను వారం రోజులలోగా మాకు లిఖితపూర్వకముగా తెలియపర్చుకొనగోరుచున్నాము. ఇట్లు,

(1) వేజండ్ల రామయ్య,
(2) సుంజాదాసు,
(3) షేకు మస్తాన్ సాహేబ్.

ఎడ్లపల్లి, (తెనాలిమారం). 15-10-59.

చీరాల మునిసిపాలిటీ

టెండరు నోటీసు

50 సీలుఫోల్డింగు కుర్చీలు సప్లయి చేయుటకు సీలు టెండర్లు తేది 26-10-59 సాయంత్రము 4-30 గంటలవరకు శ్రీ కమీషనరుగారిచే తీసుకొనబడి అవి ఆ తేదిన వెంటనే తెరవబడును. టెండరుదారుడు కుర్చీ ఒకటికి రేటు F.O.R. చీరాలకు సప్లయిచేయుటకు యివ్వవలెను. ఇందుకుగాను రు. 40/- లు ధరావతు మునిసిపల్ ట్రెజరీలో కట్టవలెను. డిపాజిటులేని టెండర్లుఆమోదింపబడవు.

(సం) సయ్యద్ హుస్సేన్,
మునిసిపల్ కమీషనరు, చీరాల.

కావలెను

ఏ.ఎం.ఏ.ఎల్. కాలేజి, అనకాపల్లి

ఇంగ్లీషు లెక్చరరు కావలెను. కనీసార్హత-సెకండ్ క్లాస్ ఆనర్సుడిగ్రీ పొందియుండవలెను. దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ 24-10-59 ఉద్యోగములో నుండువారు తమ అధికారుల ద్వారా దరఖాస్తులను పంపుకొనవలెను. దరఖాస్తు కాపిని రిజిష్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారికి పంపవలెను. టి. సూర్యయ్యచెట్టి,
కరస్పాండెంటు.

బంగోలు మునిసిపాలిటీ

ప్రకటన

ఈ మునిసిపాలిటీలోని సెకండరీ పాఠశాలలో కుట్టుపని బోధించు ఉపాధ్యాయులుగా ప్రస్తుతపు జీతము స్కేలు రు. 40-1½-70 లోను యితర అలవెన్సులతోను, పనిచేయుటకు 26-10-59 తేదీ వరకు పూర్తి అర్హతలుగలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇందుకు నిర్ణీత దరఖాస్తుఫారములుగలవు. కావలసినవారు ఫారము 1 టికి 0-50 న. పై. లు పంపుచు చెల్లించి, మునిసిపల్ ఆఫీసు నుండి పొందవచ్చును.

సైడ్ అహమద్,
మునిసిపల్ కమీషనరు.
మునిసిపల్ ఆఫీసు, బంగోలు.

1956కంపెనీలచట్టము విషయమై, మరియు

కర్నూలు నందలి రాయలసీమ వెజిటబుల్ ప్రొడక్టస్ లిమిటెడ్ విషయమై. (పైచట్టములోనిరు509 సెక్షన్‌ననుసరించి)

పైకంపెనీ వాటాదార్ల సమావేశము యీ క్రింది వ్యవహారములను పరిష్కరించుటకై 1959 నవంబరు 25 వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు కర్నూలునందలి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో జరుపబడునని యీ నోటీసు ద్వారా తెలియపర్చడమైనది.

1. లిక్విడేటర్లు తయారుచేసిన ఆఖరు లెఖలను అందుకొని, అంగీకరించి, ఆమోదించుట.
2. కంపెనీ రద్దుచేయు విషయమై ఆలోచించుట.
3. ఇతరవిషయము లేవైనవ�lలో చించుట.

కర్నూలు, 14-10-59. } ఎన్. జయరామన్, జాయింటు లిక్విడేటరు.

ఖమ్మంలో చక్కెర పంపిణీ ఏర్పాట్లు

వార్డు కొక వ్యాపారస్తుని నియామకం

ఖమ్మంమెట్టు, అక్టోబరు 8: పట్టణంలో ఇటీవల యేర్పడిన పంచదార కొరతను గుర్తించినమీదట, ఈ సమస్యను పరిష్కారంచేసే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టరు కొన్ని చర్యలు తీసుకొన్నారు.

పట్టణంలోని ప్రతి వార్డునూ, పంచదార అమ్మకం నిమిత్తం ఒక వ్యాపారస్థుణ్ణి నియమించారు. ఆయా వీధుల అవసరాలనుబట్టి ఆయా దుకాణాలకు టోకు వ్యాపారులు పంచదార సరఫరా చేస్తూంటారు. పౌరులు తమ యింటి కెంబరు (మునిసిపల్) నమోదు చేయించుకుని, చిల్లర వర్తకునికి చూపించిన మీదట, కుటుంబం అవసరాలప్రకారం ప్రతి హారానికీ ఒక వీశెకు తగ్గకుండా పంచదార పొందగలుగుతున్నారు. ప్రత్యేకావసరాలకూ, ఇతరత్రా అదనంగా కావలసివుంటే, ఖమ్మం తహశీల్దారువద్ద దరఖాస్తుచేస్తే కూపనులు లభిస్తుంటాయి. ఈవిధంగా పట్టణంలో పంచదారాలమ్మకం సాధ్యమైనంతవరకు క్రమబద్ధం చేయబడి, పౌరులకు కొంత సౌకర్యంగా వుంది.

కాని, పల్లెలలోనూ, ఇతరకేంద్రాలలోనూ, ఎక్కడా టోకు వ్యాపారస్థులు గాని, పంచదార డీలర్లు గాని లేకపోవడంతో అక్కడి పరిస్థితి చాలా యిబ్బందిగానే వున్నట్లు తెలుస్తోంది. లోగడ అంతా ఖమ్మంమీదనే ఆధారపడుతూండేవారు. ఇప్పుడు ప్రతి గ్రామ పంచాయతీకి ఈ పంచదార సప్లయిచేసి, గ్రామంలో పంపకాలకు బాధ్యతను కల్పిస్తే బాగుంటుందని ప్రముఖులు సూచిస్తున్నారు. (స్వ. వి.)

కీ. శే. పులికొండ పరబ్రహ్మశాస్త్రి

తెనాలి, అక్టోబరు 15: ప్రసిద్ధకవి, పండితుడు అయిన శ్రీ పులికొండ పరబ్రహ్మకవి 11 వ స్వర్గస్థులైనారు. నవజ్యోతి అను ఖండకావ్యం "రూపాయి" గురించిన పాస్వరఛిరిత పద్యకావ్యం, సహారి విశ్వేశ్వరచరిత్ర బుర్రకథ, బ్రహ్మంగారి మహిమలు మొదలగు పేర్కొగ్రంథాలు వీరు రచించారు. వీరి వయస్సు 66 ఏండు అరుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు కలరు.

పిలిండివిజన్

వార్తాచలన చిత్రప్రదర్శనములు

ఈ వారం ప్రోగ్రాం: భక్తకౌసల్యా, శుభోదయం అంచెలు, చంపువాటిని చంపుట, నేటి పాత్రికా సంగతులు, పవిత్ర హిమాచలము, ఇటీవలి భారత వార్తా చిత్రములు. సోమ-మంగళ-బుధ-గురు వారములలో సా॥ 6 గంటలకు; పిల్లల థియేటర్ మాంట్ రోడ్-ప్రవేశము: 25 న.పై. DA-59/277

నోటిఫికేషన్ నెం. 20.

సినిమా ఆపరేటర్ల యిరువది ఒక్కటవ సెషన్ పరీక్షలు మద్రాసులో 1960 జనవరి 25 వ తేదీ సోమవారం మరియు తరువాత దినములలోను జరుపబడును. పరీక్షకు దరఖాస్తులు అంగీకరించుటకు ఆఖరు తేదీ 26-11-59. 26-11-58 తేదీకి ముందుగా తమ పేర్లు యీ బోర్డునందు రిజిష్టరు చేయించుకొన్నవారు, మరియు యితర విధముల అర్హులైనవారు, దరఖాస్తు ఫారములకు, రూల్సుకు, శిక్షకుడికి, గవర్నమెంటు బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ ఫారు సినిమా ఆపరేటర్స్, 122, మౌంట్ రోడ్, మద్రాసు-6. వారికి తమ పూర్తిపేరు అడ్రసు, రిజిస్ట్రేషన్ తేదీ వగైరా వివరములు తెలుపుచూ, స్వంతఅడ్రసు గల కవరు, 25 వ॥ పై॥ పోస్టు బిళ్ళలు పంపి, పొందవచ్చును. శిక్షకుడు,
మద్రాసు-6.

కాకినాడ మునిసిపాలిటీ

ప్రకటన

మద్రాసుజిల్లా మునిసిపాలిటీల చట్టం 1920 లోని నెం. 78 (8) మరియు 80 సెక్షనుల ప్రకారమున్ను తరువాత చేయబడిన సవరణల ప్రకారమున్ను, తేది 21-9-59గల మునిసిపల్ కౌన్సిల్ వారితీర్మానం ప్రకారమున్ను, కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ వారు16-5-59 తేదీగల జి.ఓ.ఎం.ఎస్. నెం. 1295 ఎల్.ఏ.కు అనుబంధమైన షెడ్యూలు I ప్రకారమున్ను దరిమిలా సవరణల ప్రకారమున్ను, సూర్యారావు పేట, రమణయ్యపేట అను పేర్లుగల ప్రాంతములలో, యీ క్రింద వివరింపబడిన ప్రకారము, ఆ ప్రాంతములలోని భవనములు, భూములపై ప్రస్తుతమున్న రేట్ల ప్రకారము ఆస్తిపన్నును, వృత్తిపన్నును, సవారిబండ్లపైన, పశువులపైన పన్నులన్నూ, బండ్లపైపన్నులన్నూ మరియు నాన్-టాక్సులన్నూ తేది 1-10-59 నుండి విధించుటకు తమకు ఉద్దేశ్యముగలదని యీ ప్రకటన ద్వారా ప్రజలయొక్క నిమిత్తము తెలియపర్చడమైనది. పై విధమైన పన్నుల విధింపునకు ఆక్షేపణలు యేవరికైన వున్నయెడల, యీ ప్రకటన తేదీ నుండి 30 దినములలోగా ఆక్షేపణలు దాఖలు చేయగోరడమైనది. దాఖలైన ఆక్షేపణలను మునిసిపల్ కౌన్సిలువారు ఆలోచించెదరు.

జే. రామారావు,
మునిసిపల్ కమీషనరు.
మునిసిపల్ ఆఫీసు, కాకినాడ 2-10-59

పంచాయతీ ఎన్నికలు

పాలేకుర్రు

అభ్యర్థులు: శ్రీ పుంగరాల సుబ్బారావు, సభ్యులు: పిల్లి ధనరాజు, కందిల్లి కన్నయ్య, దంగేటి గన్నియ్య, పారిమూటి ధనరాజు, శ్రీమతి అయినవిల్లి చిల్లాయమ్మ, మంగళపిల్లి శ్రీ వెంకేశ్వర్లు, గుండా బత్తుల సూర్యనారాయణ లేకొండి నరసింహాలు గారలు.

ముప్పవరం

శ్రీ నన్నూరి వెంకటేశ్వర్లు, ముప్పనేని వెంకటేశ్వర్లు, ముప్పనేని కృష్ణయ్య, దల్లా చెంచురామయ్య, బొద్దులూరి చంద్రయ్య, మద్దినేని కొండయ్య, దర్శాల ఆదెయ్యగారలు.

కానుమోలు

శ్రీ రంభాల నాగేశ్వరరావు అధ్యక్షులు, పుజ్జిసారాయణరావు ఉపాధ్యక్షులు, ప్రత్తిపాటి ఆదినారాయణ, కిల్లంపల్లి బ్రహ్మం, చింతల రామస్వామి, కూరపాటిఘాన్సాలు, శంకర సింహాచలం, యనికేపల్లి అంజయ్య, శ్రీమతి పటపు వెంకటబల్లమ్మ గారలు.

పోలవరం

యర్రా ధర్మలింగస్వామి, తుమ్మలపల్లి వెంకయ్య, దన్నపనేని హనుమద్వెంకటలక్ష్మీనరసింహారావు, చాట్రాతి శేషగిరిరావు, దాది నారాయణ, పల్లంకి నాగేశ్వరరావు, బండి రత్తియ్యగారలు.

మురపాక

పాలిశెట్టి విశ్వనాథం, జల్లేపల్లి కూర్మనాయకులు, మీసాల లక్ష్మీనాయుడు, మీసాల శ్రీరామమూర్తి, కొన్ని సుబ్బన్న, మీసాల నారాయణ, అన్ను రామాలుగార్లు.

బూదవాడ

గాదెల కొమ్మరెడ్డి, బజ్జాల సుబ్బారెడ్డి, తన్నీరు వీరయ్య, నూతలపాటి చిన వీరయ్య, గేరా చిన్నబ్బి, యీమని పున్నారెడ్డి, చిలుకూరి రామయ్యగారలు.

చినసంద్రకొలను

అధ్యక్షులు : శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు.

పిప్పర

అధ్యక్షులు : శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, సభ్యులు : శ్రీమతి పమ్మి మహాలక్ష్మమ్మ.

పుల్లేటికుర్రు

యనమదల శ్రీరామమూర్తి, గంగేటి మశేను, వీర సందియ్య, గంటి రామస్వామి, వాసంశెట్టి వెంకన్న, అందె వెంకన్న, చిరుమూరి వెంకరత్నం, పల్లి వెంకన్న, నీతిపూడి వెంకటరెడ్డిగారలు.

కేతరాజుపల్లి

కపిలేశ్వరపు చంద్రన్న, పులబత్తి నూర్యమ్మ, సయ్యపరాజు సత్యనారాయణరాజు, ఉడతా ముత్తయ్య, పమ్మి పోతురాజు, పమ్మి నాగన్న గారలు.

వసంతవాడ

శ్రీయుతులు బి. హెచ్. వి. సుబ్బారావు (అధ్యక్షుడు) బి. వీరయ్య, ఐ. వెంకటేశు, ఎం. సీతారామయ్య, బి. పోతిరాజు, కె. భూషణం, పి. దాలెన్న, వి. సూర్యనారాయణ, శ్రీమతి భూపరాజు ప్రభావతీదేవి.

జగ్గాపురం

శ్రీయుతులు పి. వెంకటేశ్వర్లు (అధ్యక్షుడు) పి. రామకోటయ్య, ఎం. వెంకయ్య, బి. దాసనాయన, డి. కోటేశ్వరరావు, ఎం. కోటిలింగం, ఎస్. ఇసాక్, శ్రీమతి కె.అన్నపూర్ణమ్మ.

కణితి

శ్రీయుతులు ఎస్. జగన్నాథరాజు, (అధ్యక్షుడు) ఎస్. పద్మనాభరాజు, జి. పెన్నాసిదేవుళ్ళు, ఎం. సింహాచలం, పి. నూకిరాజు, కె. రాములు, ఎస్. మాధవస్వామి, శ్రీమతి పి. అప్పల వరమ్మ.

శ్రీ. ఎర్రగుడి

శ్రీయుతులు అయ్యపురెడ్డి, మాదన్న రామచంద్రారెడ్డి, కొత్తన్న లక్ష్మయ్య వెంకటస్వామి.

తిళ్ళకుప్ప

అధ్యక్షుడు - శ్రీ ఆర్. వెంకన్న, ఉపాధ్యక్షుడు - శ్రీ వి. స్వామినాయుడు, సభ్యురాలు-శ్రీమతి పి.పీతమ్మ.

జి. వేమవరం

శ్రీమతి ఎ. సుభద్రమ్మ (అధ్యక్షురాలు) శ్రీయుతులు జి. పట్టాభిరామయ్య, జి. సూర్యనారాయణ, పి. సత్తిరాజు, డి. ధర్మారావు, ఎస్. వీరాస్వామి, ఎస్. మీరాసాహెబ్.

పసువుల్లంక

శ్రీయుతులు ఇ. వెంకటరత్నం, ఎం. పట్టాభిరామయ్య, సి. సత్యనారాయణ, జి. సరపన్న, ఎ. గంగిశెట్టి,ఎస్. నారాయణమూర్తి, శ్రీమతి ఇ. సూరమ్మ.

మురమళ్ళ

శ్రీయుతులు జె. బాపిరాజు, (అధ్యక్షుడు) ఎస్. సత్యనారాయణ (ఉపాధ్యక్షుడు) డి. బుచ్చిరాజు, ఎస్. నరసింహరాజు, పి. వీరన్న శెట్టి, సి. మాణిక్యం, కె. చంద్రరావు, శ్రీమతి కె. మాణిక్యాంబ.

గుత్తెనదీవి

శ్రీయుతులు ఎ. సుబ్బారావు (అధ్యక్షుడు) ఎం. నాగేశ్వరరావు, సి. సీతారామస్వామి, జి. స్వామినాయుడు, ఎ బాపనయ్య, వి. గంగరాజు, ఎం. సుబ్బారాయుడు, పి. కమలనాథం శ్రీమతి ఎ. నరసమాంబ.

పొన్నూరు

అధ్యక్షుడు శ్రీ కె. వెంకయ్య.

కత్తిమండ

శ్రీయుతులు ఎ. వి. వి. ఎస్. ఎల్. నృసింహరాజు, ఎ. ఎస్.ఆర్. నృసింహరాజు, సి. వెంకయ్య, బి. వీరన్న, కె. వి. నరసయ్య, పి. రామకృష్ణమూర్తి, డి. రామరాసు, కె. ఆనందరావు.

అల్లిపురం

శ్రీయుతులు సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి, పొన్నాల చంద్రశేఖరరెడ్డి కన్న రామయ్య. శ్రీమతి దానయ్య, రాచగొల్ల నరసింహయ్య, మేకల కృష్ణయ్య, మహమ్మద్ ముద్దూజాసాహెబు, ఇనుకొండ వెంకయ్యగార్లు.

పొట్టిపాళెం

కొండ్లపూడి మల్లారెడ్డి కనుపూరు రామరెడ్డి, కొండ్లపూడి దశిరథ రామిరెడ్డి పల్లంరెడ్డి గోపాలరెడ్డి గోవుల పిచ్చయ్యరెడ్డి, జానారమణయ్య సుర్రం సుస్తానరావుగార్లు.

ఈపూరు

శ్రీయుతులు శివనాక శివరామరెడ్డి, ఈపూరు వెంకటరెడ్డి పొములసుబ్బడు, వేంకటేశ్వర్లు, అల్లిరి సాయము, దువూరు వెంకటసుబ్బారెడ్డి పెర్నాటి వెంకట సుబ్బారావుగారలు.

పాపినేనిపల్లె

మోదాల చిన్నరామయ్య గుంటూరి రంగయ్య మోదాల బ్రహ్మయ్య మోదాల రామయ్య బొల్లివరం నారపు రెడ్డి గాదం గురువయ్య నందిరెడ్డి వెంకటరెడ్డిగార్లు.

చినకంభం

చినకంభం చట్టి ముసలయ్య అధ్యక్షులు, సభ్యులు చిట్లం చిన్నబోయయ్య, పరమస్తుమాల్యాద్రి అలవాల దాలయ్య అన్నం వెంకట సుబ్బయ్య సైయిదీ కాశిం గడ్డంపీయ్య మున్నంగి కర్లమ్మగారలు.

ముండ్లపాడు

పుల్లారెడ్డి యస్. భూసిరెడ్డి యస్. వెంకటేశం ఎ. పిచ్చయ్య జి. భద్రయ్య ఈశ్వరయ్య ఆర్. అల్లూరయ్య, దుగ్గిపోడు రామయ్యగారలు.

గడ్డంవారిపాలెం

శ్రీయుతులు: పి. చిన్నస్వామి, ఎం. పుల్లయ్య. జయరామరెడ్డి, రామచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, సిద్దారెడ్డి, ఆర్. గంగయ్య, శ్రీమతి సాయమ్మ.

ఎలుకపాడు

శ్రీయుతులు: సి శ్రీరాములు (అధ్యక్షుడు); కె. వెంకయ్య, పి. బసవపున్నయ్య, ఎ. వెంకటేశ్వరరావు, కె. పురుషోత్తం, ఎం. ఇస్మాయిల్ శ్రీమతి ఎం. తమ్మమ్మ.

గుల్లపూడి విమానము

శ్రీయుతులు: ఎలిచ మంటరాయణ (అధ్యక్షుడు), కె. వి. కృష్ణమూర్తి, ఎం. ధర్మయ్య, బి. మల్లేశ్వరరావు, జి. ధర్మయ్య, కె. వీరభద్రరావు, జి. సత్యనారాయణ, శ్రీమతి ఎం. సుగుణావతి.

లోపూడి

శ్రీయుతులు డి. రామయ్య (అధ్యక్షుడు), కె. సూర్యారావు, టి. వెంకయ్య, పి. సీతారామయ్య, ఎస్. సుబ్బయ్య, జి. వీరాస్వామి, బి. శ్రీరాములు శ్రీమతి వై. మరియమ్మ.

చక్కపల్లి

శ్రీయుతులు: ఎ. కృష్ణారావు (అధ్యక్షుడు), డి. ఎసరత్నం, ఎ. వెంకయ్య, ఎం. అంజయ్య, ఎం. వెంకటేశ్వరరావు, కె. అంజనేయులు, కె. లక్ష్మీనారాయణ, శ్రీమతి సి. మహాలక్ష్మమ్మ.

మురమళ్ల

శ్రీయుతులు: జె. బాపిరాజు (అధ్యక్షుడు), ఎస్. వి. సత్యనారాయణరాజు ఎ. నరసింహరాజు, డి. బుచ్చిరాజు, పి. వీరన్న పెట్టి, కె. చంద్రరావు, సి. మాణిక్యం, శ్రీమతి కె. బులిమాణిక్యం.

రావులపాడు

శ్రీయుతులు: ఎస్. వెంకటసుబ్బారావు (అధ్యక్షుడు), కె. వెంకటబలం. ఎస్. రామస్వామి, ఎస్. పుండరీకాక్షుడు, సి. సుబ్బారావు, ఎస్. సూరన్న, శ్రీమతి ఎస్. మంగమ్మ.

సల్లజర్ల

శ్రీయుతులు: వి. శేషగిరిరావు (అధ్యక్షుడు), ఎం. వెంకటరత్నం, ఆర్. గంగరాజు, ఎస్. జగ్గయ్య, ఎం. రాఘవులు, బి. లక్ష్మీపతి, జి. సోమయ్య, ఆర్. పెద్దధర్మయ్య, శ్రీమతి వి. సీతారత్నం.

అడవులదీవి

అధ్యక్షుడు-శ్రీ వై. వెంకటరమణారావు.

గొరిజవోలు

అధ్యక్షుడు-శ్రీ జి. రోశయ్య.

కుల్లూరు

అధ్యక్షుడు-శ్రీ ఎల్. చెంచయ్య.

కోటబొమ్మాళి

అధ్యక్షుడు-శ్రీ కె. వెంకటరమణయ్య.

గంగినేనిపాలెం

శ్రీయుతులు కోపూరు వెంకటసుబ్బారావు (అధ్యక్షుడు), మంగళం పాటి పుల్లారావు (ఉపాధ్యక్షుడు) జవ్వాజి వెంకటనరసింహారావు, గుత్తపల్లి నాగేశ్వరరావు, చింతోటి వెంకయ్య, కోవూరు నాగభూషణం, శ్రీమతి దారదయామణి.

క్రీడారంగం

ఆంధ్ర ఘన విజయం

జాతీయఫుట్‌బాల్ పోటీలలో ఉత్తరప్రదేశ్ ఓటమి

ఆంధ్రప్రదేశ్-4 ఉత్తరప్రదేశ్-1

నౌగాంగ్ (అస్సాం), అక్టోబరు 17: జాతీయ ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో రెండవవర్గంలో నేడు ఆంధ్రప్రదేశ్ జట్టు 4-1 గోల్సుతో ఉత్తరప్రదేశ్‌ను అవలీలగా ఓడించినది. ఆంధ్రులు ప్రథమార్థంలోనే మూడు గోల్సు చేశారు. ఉత్తరార్థంలో ఉభయపక్షాలవారు చెరొక గోలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ జట్టులో ఆరుగురు కొత్తఆటగాళ్ళు ఉన్నారు. వారు ప్రసాదరావు, ఎడ్వర్డ్, హకీమ్. ఉస్మాన్, గుల్జార్, కృష్ణదాస్. అయినా ఆంధ్రులే గొప్పనైపుణ్యం, ప్రతిభ ప్రదర్శించారు.

ఫార్వర్డ్సు విశేషమైన పోరాటంతో ఉత్తరులకు బంతి అందజేసుకుంటూ దాడులు సాగించి ఎదిరిపక్షాన్ని చికాకు పరిచారు. దీనికి ఉత్తరప్రదేశ్ బాక్సు తిట కొనలేకపోయారు. ఏమైనా బంతి తన్నడంలో కింగారూలుగా గోలు చేయడానికి లభించిన అనేకమైన అవకాశాలను ఆంధ్రులు వినియోగించుకొనలేకపోయారు.

ఉత్తరప్రదేశ్ ఫార్వర్డ్సు ఒక్కసారిమాత్రం కలిసికట్టుగా దాడి సాగించారు. ఆపర్యాయం గోలుచేశారు.

ఆంధ్రజట్టులో రైట్ ఇన్ హమీద్ తోడివారికి బంతి అందజేయడంలో ప్రదర్శించిన నేర్పు ప్రేక్షకులను ముగ్ధులను చేసినది. ఆతిథి గుల్జార్, జుల్ ఫికర్ తోడుఅయినారు.

ఆంధ్రుల తరిపున గుల్జార్ రెండు గోలు, హమీద్, కృష్ణదాస్ చెరొక గోలు, ఉత్తరప్రదేశ్ తరిపున కెయిజర్ ఒకగోలు చేశారు.

జట్టు: ఆంధ్రప్రదేశ్ -ప్రసాదరావు, అజీజ్, కలీమ్; ఎడ్వర్డ్, హకీమ్, యూసఫ్; ఉస్మాన్, హమీద్, గుల్జార్, జుల్ ఫికర్, కృష్ణదాస్.

ఉత్తరప్రదేశ్ - శంకర్; థాపా, రావత్ సురేంద్రసింగ్, కమలప్రసాద్, సేన్ గుప్తా ఘోష్, మధురప్రసాద్, కెయిజర్, [illegible] బజారూరీ, గుప్తా.

రెండు సర్వీసెస్ అస్సాంజట్లకు పోటీ జరుగుతుంది.

కొలంబో వ్యాయామ క్రీడల పోటీలు

భారతీయులచే రెండు కొత్త రికార్డు స్థాపన

కొలంబో, అక్టోబరు 17: ఎస్ ఎల్టెటిక్ క్లబ్ నిర్వహిస్తున్న వ్యాయామ క్రీడలపోటీలు నేడు ఇక్కడ ప్రారంభమైనవి. భారత ప్రతినిధులు సింహాళం ప్రతినిధులకు మించిన సామర్థ్యం ప్రదర్శించారు. భారత ప్రతినిధులలో పాన్‌సింగ్, దల్ జీత్ సింగ్ రెండు కొత్త రికార్డ్సు స్థాపించారు.

పాన్‌సింగ్ 1,500 మీటర్లు పరుగులో సింహాళం రికార్డ్ అధిగమించారు. పాన్‌సింగ్ 4 నిమిషాల 0.8 సెకన్లలో 1,500 మీటరు పరుగెత్తారు. వెనుకటి రికార్డ్ 4 నిమిషాల 5.8 సెకన్లు.

దల్ జీత్ సింగ్ 800 మీటర్లు హీట్స్‌లో కొత్త రికార్డ్ స్థాపించారు. ఆయన 1 నిమిషం 56 సెకన్లలో ఆ దూరం పరుగుతీశారు. వెనుకటి సింహాళం రికార్డ్ 1 నిమిషం 58.1 సెకన్లు.

ఎస్ క్లబ్ జట్టు 400 మీటర్లు రిలేలో గెలుపొందినది. కాలం 43.8 సెకన్లు. ఇది కొత్త జాతీయరికార్డ్. ఈ పోటీలో భారతజట్టు (సుఖన్‌సింగ్, అజిత్ సింగ్, దర్ జీత్ సింగ్, మిల్కాసింగ్) ద్వితీయస్థానం ఆక్రమించినది.

హాప్, స్టెప్ అండ్ జంప్‌లో సి. ఎస్. ముత్తయ్య (బెంగుళూరు) గెలుపొందారు. దూరం 47 అడుగుల ఒక అంగుళం. ముత్తయ్య 110 మీటర్లు హర్డిల్స్, లాంగ్ జంప్ ఫైనల్స్ చేరుకొన్నారు.

మిల్కాసింగ్ 200 మీటర్లు ఫైనల్, 400 మీటర్లు ఫైనల్, సుఖన్‌సింగ్ 100 మీటర్లు ఫైనల్ చేరుకొన్నారు.

హాట్ పోట్ ఫైనల్‌లో ఎ. జి. రోడ్రిగో (సింహాళం-40 అడుగుల 9 అంగుళాలు); పోల్ వాల్ట్ ఫైనల్‌లో డబ్లియు. డబ్లియు. టి. విన్‌సెంట్ (సింహాళం-11 అడుగులు); డిస్కస్

నానావతి విచారణ:

'పెనగులాటలో ప్రమాదవశాత్తు రివాల్వర్ పేలిందనడం కల్పితం'

కావాలని చేసిన హత్యా నేరమేనని ప్రాసిక్యూటర్ వాదం

బొంబాయి, అక్టో 17: "కమాండర్ కె. యం. నానావతి ఇచ్చిన వాక్యాన్ని బట్టిచూస్తే అది ఆయన చేసిన నేరం ఒప్పుకున్నట్లుగానే కన్పిస్తున్నది. ప్రమాదవశాత్తు ఏవో కొన్ని గుండ్లు ఆయన రివాల్వర్‌నుంచి దూసుకుపోయి ప్రేమిస్తున్న కథ కేవలం కల్పితమే. జరిగింది నిజం గా నూటికి నూరుపాళ్ళు హత్యే" అని చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సి. యం. త్రివేది బొంబాయి హైకోర్టు జడ్జీల ఎదుట నానావతి హత్యానేర విచారణ పందిరిలో నేడు వాదించారు.

ప్రాసిక్యూషన్ వారు చూపెట్టిన సాక్ష్యాధారాలబట్టి హత్యా నేరాన్ని రుజువుగా అమోదించవలసి వున్నప్పటికీ, హత్యగాని నరహత్య నేరం గాదనిని పరిశీలించదగిన కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఈ కేసులో కలవు. ప్రాసిక్యూషన్ సుదీర్ఘమైన వాంగ్మూలాన్ని శ్రీ త్రివేది నిన్నటి తీర్పువాదంలో తెలిపారు. అయితే శ్రీ త్రివేది నేడు తిరిగి తమవాదాన్ని కొనసాగిస్తూ "అట్టి పరిస్థితులు ప్రత్యేకించి ఇందులో ఉన్నవని నేను అనను. నేను చెప్పేదొక్కటి అర్థం ప్రాసిక్యూషన్ ఆ వాదాన్ని విశ్వసించారనే." అని ప్రకటన చేశారు. తమ వాదనలో ఇంకొకటి వివరించారు.

"ఈ కేసులోని పరిస్థితులు రివాల్వరు నుంచి అనుకోకుండా గుండు దూసుకుపోయి ప్రేమికుణ్ణి వాదాన్ని అనుసరించగా లేవు. అవటానికి మనిషి దురుసుతనం, మాట దూకుడు బల్ల ఆకస్మాత్తుగా రెచ్చిపోయి హత్య చేశాడనడానికి కూడా వీల్లేదు. అదే జరిగివుంటే పోనీ దీనిని ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యకాని పరిధి నేరంగా పరిగణించకలుగుతుంది. అసలు నిజానికి ఏప్రిల్ 27 న జరిగినది ఇదని నా అభిప్రాయం. అదేమంటే:

ఆహూజా తన గదిలో బల్ల ఎదుటగా కూర్చొని బటలేసుకుంటూ తలదిరుపుకుంటూ ఉన్నాడు. ఆ సమయానికి ఆ గదిలో నానావతి ప్రవేశించాడు. తలుపు తెరుచుకున్న దప్పుడు, 'మరికి వుందా' అన్న తిట్టు వినబడేసరికి ఆహూజా వైపుకు తిరిగాడు. తిరువాతి రెండు వాక్యాలు ఒకరి కొకరు మాట్లాడుకున్నారు. వెంటనే నానావతి రివాల్వరును [redacted] ఆహూజా భియ [redacted] తిలుపు [redacted]

[redacted] రాచన



దాంపత్య సుఖాలు అనుభవించుచు కూడ, ఆపద లేమను మంగులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకొనడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు, కనిపెట్టిన, కనీవినని మైన 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అనవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, సుఖ ప్రసవానికి గర్భిణీ స్త్రీలు మంగుగా తీసుకొనవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు. అవుపరమైన బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి. యం. ఏ. వారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. నా రు. 3.50 పోస్టుఖర్చులు ఉచితం. మూర్తి & విజాయకం, 88, పీటర్సుగోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం వెంటనే వి. పి. పోస్టుద్వారా పంపబడును.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిస్థితిని దర్శనముగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపై మీకు యిష్టమగు ఒక పువ్వు పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, పేరు వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మీము, గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము. ఏవ్యవహారములో మీకు జయము కలుగును, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశయాత్రము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అక్రమద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాపవారిగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి.పి.ఖర్చులు ప్రత్యేకం) దుష్ప్రకృతులు లేనివారు వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు కూ పూనీపైన పంపబడును. మేము పంపిన జోస్యాన్ని మీకు తృప్తిగా లేనియెడల పైకమువాపసు. ఒక సారిపరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Kaj Jyotishi (AP-3) Jullundur City.



అక్రమసారా బట్టీల నిర్మూలన

తెలంగాణాలో రెవెన్యూ బోర్డు ఉద్యమం

హైదరాబాదు, అక్టోబరు 18: మద్యనిషేధ చట్టం అమలులో లేని తెలంగాణాలో నానాటికి పెగుతున్న అక్రమసారా బట్టీలను నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ బోర్డు సమగ్రమైన ఉద్యమం ప్రారంభించింది.

జిల్లాలలో సంవార ఎక్సైజ్ దళాలను పునర్వ్యవస్థీకరించటం, ప్రత్యేకంగా రెవెన్యూబోర్డు అజ్మాయిషీలో ఉండే ఒక ప్రత్యేక దళాన్ని, పరిశోధనా విభాగాన్ని ఏర్పాటు చేయటం, సారా పై విధించే పన్నులో సుమారు సగం తగ్గించటం ఇందులకు గాను తీసుకున్న చర్యలు. ప్రత్యేక దళానికి పరిశోధనా విభాగానికి శ్రీ ఎస్. వంకటేశ్వరరావు ప్రత్యేక కార్యాధికారిగా నియుక్తులయ్యారు.

లైసెన్సు పొందిన వర్తకులు కొత్త పద్ధతి ననుసరించి తిమ అమ్మకాలను రెంటిపుకు పెంచుకోవలసి వుంటుందనీ, అంగుబల్ల పాలపై పన్ను తగ్గించినా ప్రభుత్వ ఆదాయం తగ్గనీ ఒక అధికారి తెల్పారు. ఇదివరకు అమలులో ఉన్న పద్ధతి ప్రకారం ప్రతి వర్తకులకు కనీస కోటా నిర్ణయించేవారు. నూతన పద్ధతి తెలంగాణా అంతటా నిజయవంతంగా అమలు అవుతూ ఉండటమేకాక, రాష్ట్రం నలుమూలనుంచి 6 వేల పుట గుల్కా హవా తెప్పించుకోవలసి వస్తోంది. ఈ ఏడు పంటలు దెబ్బతిన్నందువల్ల గుల్కా హవా ఉత్పత్తిరాష్ట్రంలో తగ్గింది. పంటలు దెబ్బతినటం, చెల్లం ధరలు పెరగటంతోపాటు, ప్రభుత్వం తీసుకున్న చర్యవల్ల అక్రమ సారా బట్టీలు చాలావరకు నిర్మూలింపబడగల మని ఆశిస్తున్నట్లు పై అధికారి పేర్కొన్నారు. హైదరాబాదు నగరంలో నే దాదాపు 8 వేల అక్రమసారా బట్టీలు ఉన్నాయని అయన వివరించారు.

ఎక్సైజ్ శాఖలో అవినీతికి పాల్పడిన ఉద్యోగులపై ప్రత్యేకదళం, పరిశోధనా విభాగం కఠినమైన చర్యలు తీసుకున్నాయి. ఈ ఉద్యోగులు ఇంతవరకు అక్రమ సారాబట్టీలను ప్రోత్సహిస్తూ వచ్చారు. గత 10 మాసాలలో ఇలాంటివి దాదాపు 600 వేరాలను పట్టుకొని తగుచర్యలు తీసుకోటం జరిగింది. రు 50 వేల అపహరణకు సంబంధించిన నేరంలో ఖమ్మం ఎక్సైజ్ సూపరింటెండెంట్ పై చర్య తీసుకున్నారు. కొమారెడ్డి సారా ప్యాక్టరీలో 2 వేల పుట గుల్కా హవా కొరత కనిపించిన సందర్భంలో ఇద్దరు స్కూల ఇన్‌స్పెక్టర్లను, ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేశారు. ఉత్పత్తి రానికి సూర్యాపేట 18: హైదరాబాదు, నీ కి [illegible] రాబాదు నగరాలకు సరఫరా చేసే నిమిత్తం మేక్యూల్ స్టిల్ 15 వ తేదీవరకు నిల్వచేసిన ఒక అప్పర్ డివిజన్ గుమాస్తా పై చర్య తీసుకున్నారు. ఈ మేకర్లు, పట్టలు ఆతిరువారి ఒక అక్రమ వ్యాపారస్తుని వద్దగల విదేశీ సారా సీసాలపై కనిపించాయి. ఆ వ్యాపారస్తుని అరెస్టు చేశారు.

గుడివాడ పురపాలక సంఘం

అధ్యక్షులుగా కోగంటి రాజబాపయ్యఎన్నిక

గుడివాడ, అక్టోబరు 17: పురపాలక అధ్యక్షులుగా శ్రీ కోగంటి రాజబాపయ్య రెండు ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు. వీరికి 12 ఓట్లు, శ్రీ బోయిన అయ్యప్పకు 10 ఓట్లు వచ్చాయి. ఆర్. డి. ఓ. శ్రీ జి. కుమారస్వామి రెడ్డి ఎన్నిక జరిపించారు. ప్రారంభంలో మొత్తం 24 మంది ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ రాజబాపయ్య గారిని బంచి మేజస్ట్రేటుగా రెండు సార్లు పని చేశారు. సహకార మార్కెటింగ్ సంఘ డైరెక్టరుగా కూడా పనిచేశారు. ప్రస్తుతం శ్రీ జేంద్రనగరు సహకార గృహ నిర్మాణ సంఘ డైరెక్టరు.

చేతులతో [illegible] కిమోడోగీ, పందా చెప్పారు. ఇదెలగు చెప్పమన్నారు? ఇ- కేవలం గుమూగు హత్యే! అంటగాని ఎంత చెప్పుగా కొలుస్తాడో హత్యం చెప్పడంలో గల ఉద్దేశం? అవలు చెప్పుకొనగు కూడాను."

"డిఫెన్సు సాక్షి శ్రీ ఎ. వి. బాలిగా నిమయం. ఈయన ప్రముఖ శిస్త్ర చికిత్సకుడు. ఈయన ఉద్దేశపూర్వకంగా పక్షపాతి పక్షమును ప్రదర్శించారు. పెనగులాట జరిగినప్పుడు బలప్రయోగం కుపయోగపడిన ఆయుధాలు తీసుకొనవలసిన అభిప్రాయం కూడా వెలిబుచ్చినట్లుగానే ఇగుక్కున్నారు. శ్రీ బాలిగా ప్రముఖ శిస్త్ర చికిత్సకులేగాని శ్రీ ఝూలా వంటి శవ పరీక్ష నిపుణుడు కారు. శ్రీ ఝూలా గారు అనేక శవాలను పరీక్షిస్తుంటారు. పైగా శ్రీ బాలిగా తాను వైద్యశాస్త్రశాస్త్ర విషయాలు క్షుణ్ణంగా తెలిసిన నిపుణుడను కొనని అంగీకరించారు. కాని శ్రీ ఝూలా నిపుణుడే. ఈ కేసులో సమస్యను గజిబిజి చేసేందుకే ఈయన్ను అంటే బాలిగారు డిఫెన్సు వారు సాక్షిగా పిలిచారు. శ్రీ బాలిగా ప్రావీణ్యం. అర్హతలు సంగతి ఎలా వున్నా, ఇవన్నీ ఈ కేసులో మాత్రం ద్వితీయస్థానం ఆక్రమిస్తాయి."

సోమవారంనాడు కూడా ప్రాసిక్యూషన్ తమ వాదన కొనసాగిస్తారు.

సింహళం మలయాలకు ఆంధ్రనుంచి ఎగుమతులకు వీళ్లు

ఆదేశాలలో మార్కెటింగ్ ఫెడరేషన్ శాఖలు పెట్టాలని శ్రీ సుబ్బారెడ్డి సూచన

హైదరాబాద్, అక్టోబరు 17: సింహళము, మలయాలతో వ్యాపారం వృద్ధి కావాలంటే మార్కెటు నివేదికలను తెప్పించుకుంటూ, దిగుమతి కేంద్రాలలో ఫెడరేషన్ శాఖలను ఏర్పాటు చేయటం అవసరమని ఆంధ్రా మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

శ్రీ సుబ్బారెడ్డి ఇటవల సింహళము, సింగపూర్, పెనాంగ్‌లలో పర్యటించి అక్కడి వారికి అవసరమైనవి వస్తువులనుగురించి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుండి వ్యవసాయ ఉత్పత్తుల వివరాలను తెలుసుకొని వచ్చి ప్రభుత్వానికి ఒక నివేదిక అందజేశారు. శ్రీ సుబ్బారెడ్డిగారి వెంట ఫెడరేషన్ బి జి నెస్ మానేజరుకూడా వున్నారు.

ఈ నివేదికలో ఇంకా ఇల్లా తెలియజేశారు: "సింహళమునకు మనదేశము నుండి 1957 లో రు 226.06 8,492 లు, 1958 సెప్టెంబరు 30 తో అంతమైన కాలంలో రు 156,284 017 లు విలువగల సరుకు ఎగుమతి అయింది. ఇది మొత్తం ఆ దేశం దిగుమతులలో 13 % అవుతుంది. ఈ ఎగుమతులలో చాలా భాగం ట్యూటికొరిన్ రేవు నుండా జరుగుతోంది. కొలంబోలో ఆహార ధాన్యవ్యాపారం చేసేవారు 50 మంది వరకు వున్నారు. వీరిలో చాలామంది అక్కడ స్థిరపడిన భారతీయులే. సింహళంలో వాడకం వస్తువుల రవాణా సహకార టోకు విక్రయ సంస్థపరంగా జరుగుతోంది. జీవనమూల్యమును తగ్గించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కొంతి కంట్రోలు చేస్తున్నది. వర్తకులనుండి సరుకును స్వాధీనం చేసుకునే అధికారం ఈ సహకారటోకువిక్రయ సంస్థకు వుంది. ధరలు పెరిగినప్పుడు ఈ సంస్థ వర్తకులనుండి 90 వంతుల సరుకును పట్టుగరమీద 5% కు మించకుండా పట్టుగరమీద 5% కు మించకుండా కొని స్వాధీనం చేసుకుంటారు సహకారసంస్థద్వారా తక్కువ ధరకు విక్రయించి తేడాను ప్రభుత్వం భరిస్తున్నారు. సింహళమునకు ఎక్కువగా ఉల్లిపాయలు, మిర్చి, కంది, పెసర, మినుము పప్పులు, చెల్లం, పసుపు, వెల్లుల్లి, చింతపండు, కొంతి, చిట్టి ఎగుమతి అవుతున్నాయి.

చీనా వారి పోటీ

[illegible] తుడు సాజేంజ్ తో [illegible] చీనా వారి పోటీ [illegible]

ప్రఖ్యాతి గాంచిన మార్దంగికుడు శ్రీ కింతాడ అప్పన్న గారు. స్వస్థలమైన నరసన్నపేటలో తిగి 80వ ఏట (ఈమధ్య) మరణించారు.

సినీనటుడు నాగేశ్వరరావు కుటుంబానికి సహాయం

గవర్నర్ కళామందిరంచే 2 వేలు విరాళం

హైదరాబాద్, అక్టో 16: కీ॥ శే॥ ఆర్. నాగేశ్వరరావు కుటుంబ సహాయ నిధి ఛైర్మన్ లేఖలో నొకటైన శ్రీ ఎస్. వి. రంగారావుగారికి ఆదివారంఉదయం అజంతా టాకీసులో వ్యాయశాఖ కార్యదర్శి శ్రీ డి. సూర్యనారాయణ స్వామి రవీంద్ర కళామందిరం తరపున రెండువేల రూపాయలకు చెక్కును అందజేశారు.

నిధికి ధనం వసూలుచేసే నిమిత్తం రవీంద్ర కళామందిరం వారు 'దొంగల్లో దొర' చిత్రప్రదర్శనము ఏర్పాటు చేశారు.

కళామందిరం ఉపాధ్యక్షుడు శ్రీ స్వామి ఈ సందర్భంలో మాట్లాడుతూ కీ॥ శే॥ ఆర్. నాగేశ్వరరావు కళాకారులం గురించి, వారికుటుంబ సహాయమునకు గాను మద్రాసులో శ్రీయుతులు ఎస్. వి. రంగారావు, బి. నాగిరెడ్డి, ఎ. నాగేశ్వరరావుగార్లు చేస్తున్న కృషిని గురించి చెప్పారు.

ఛైర్మన్ గారల తరపున శ్రీ ఎస్. వి. రంగారావు ఈ నిధికి వసూలయ్యే ప్రతి ఒక్క రూపాయి కళాభిమానులకు, నాగేశ్వరరావుపిల్లల హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోని అభిమానులకు నిదర్శనంగా వుండగలదని అన్నారు. కళామందిరం కార్యదర్శి వందనము అర్పించారు.

బాధపడుతున్నారా?



ఆ బాధ నిచ్చు దగ్గునకు తప్పక విరామ మిచ్చు

టస్సనాల్

కాఫ్ సిరప్పును పుచ్చుకొనండి

అకౌంటు టెస్టు ఫలితాలు

హైదరాబాదు, అక్టోబరు 17: ఈ క్రింది సంబర్లుగల సెకండరీ అండ్ ట్రయినింగ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 1959 జులైలో జరిగిన అకౌంట్ టెస్టులో ఉత్తీర్ణులయ్యారు.

1 2 3 4 12 14 15 25 26 30 31 32 36-ఎ 39 40 41 44 45 48 49 50 51 54 55 59 60 68 64 64-ఎ 65 66 67 69 71 72 75 76 80 81 85 86 97 99 100 101 107 109 118 115 121.

మెడికో సోషల్ వర్కు పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, అక్టోబరు 15: ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో 1959 సెప్టెంబరులో జరిగిన మెడికల్ సోషల్ వర్కు పరీక్షలో ఈ క్రింది వారు ఉత్తీర్ణులయ్యారు.

శ్రీమతి సుల్తానా కిర్మాని, కుమారి వహీద్ సుల్తానా, కుమారి లక్ష్మీకాంతం, కుమారి రజియా అక్రం, కుమారి యస్. డి. ప్లారెన్స్, కుమారి ఖయిసర్ జహా.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎమ్. ఇడి. డిగ్రీ ఫలితాలు

వాల్తేరు, అక్టోబరు 16: ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యయన 1959 ఏప్రిల్ లో జరిగిన ఎమ్. ఇడి., డిగ్రీ పరీక్షలలో ఈ క్రింది విద్యార్థులు కృతార్థులైనారు. మొదటి పార్టు (లిఖితవిభాగం :- 1. 3. రెండవపార్టు (డిజర్టేషన్) :- 1, 2, 3.



మీరు బాగుగా జీవించాలనుకుంటే... దీనిని చదువండి!

ఈ రోజుల్లో బాగుగా జీవించడానికి ఎన్నో అవకాశములు ఉన్నాయి. అయినా, చాలమంది పాత కాలపు గుడ్డి నమ్మకాలమ పట్టుకు కూర్చొని ఆ అవకాశములను జారవిడుచుకొంటున్నారు.

ఉదాహరణగా తిండి అలవాట్లను తీసుకోండి. ప్రతి వ్యక్తి ఆరోగ్యముగా మరియు బలముగా ఉండడమునకు ప్రతి దినము కనీసము రెండు ఔన్సుల ఉడ్డుపదార్థము అవసరమని శాస్త్రరీత్యా నిరూపించబడినది. ఈ ఉడ్డుపదార్థము మనకు వనస్పతి ద్వారా తేలికగా లభిస్తోంది. అయినా చాలమంది యింకా వనస్పతిలో వంట చేయడమునకు విముఖులుగానే ఉన్నారు. వారి ఉద్దేశములో యీ శుద్ధమైన ఉడ్డుపదార్థము ఒక్క మన దేశములోనే తయారవుతున్న అల్లర చిల్లర పదార్థమని. కాని ప్రపంచమంతటా, శాక మాసెలనుండి తయారైన ఉడ్డుపదార్థములను ఆరోగ్యవంతులు వంటకు వాడతారని వారు గమనించరు. ఇంకా, డెన్మార్క్, హాలెండ్ మరియు అమెరికా వంటి ప్రపంచములో కెల్లా, వెన్న ఎక్కువగా ఉత్పత్తి అయే దేశములలో కూడ, వెన్నవంటి పాలనుండి తయారయే ఉడ్డుపదార్థములకంటె వనస్పతి వంటి శాక మాసెలనుండి తయారైన ఉడ్డుపదార్థములనే ఎక్కువ వాడతారు. దానికి కారణము ఏమంటే, యీ శాక ఉడ్డు పదార్థములు పాల ఉడ్డుపదార్థములంత శక్తిదాయకమైనవని, ఆరోగ్యదాయకమైనవని మరియు పొదుపైనవని వారికి తెలియుమ.

ముఖ్యమైన విటమినుతో పుష్టికరము చేయబడిన శుద్ధమైన పోషణ

వనస్పతి వేరుసెగ మరియు నువ్వుల నూనెల నుండి తయారుచేయబడినది. శుద్ధమైన, శ్రేష్ఠమైన వనస్పతి మీకు లభించుటకు కఠినమైన ప్రమాణములకు తగినట్లు ఉండే అధునికమైన మరియు ఆరోగ్యరక్షక కార్ఖానాలలో అది శుద్ధీకరింపబడి, తయారుచేయబడుతున్నది! అంతేకాకుండా, దాని ప్రతి టిన్ను 700 ఇంటర్ నేషనల్ యూనిట్ల విటమిను 'ఏ'తో పుష్టికరముగా చేయబడినది. విటమిను 'ఏ' కళ్లను మరియు చర్మమును ఆరోగ్యవంతముగా ఉంచుటకు ఎంతో ముఖ్యమైనది.

ప్రపంచమంతటా, ఉన్నత జీవన ప్రమాణములుగల జనులు వంటకు వాడుటకు శాక మాసెల నుండి తయారైన ఉడ్డు పదార్థమును వనస్పతిని ఎన్నుకొంటున్నారు. మీరూ యీ పాటికి శుద్ధమైన, పుష్టికరమగు వనస్పతిని వంటకు వాడడము ప్రారంభించకూడదూ?

వనస్పతి—గృహిణులకు వరప్రసాదము

ఈ క్రమ్మగాలిన కంపెనీలో ఒక కంపెనీ తయారుచేసే వనస్పతి కావాలని అడగండి:

అమ్మోర్ టిమర్ ఖాయ్.....తమదా
అమ్రిత్ వనస్పతి కంపెనీ లిమిటెడ్.....గోర్దన్ ఆర్యన్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్.....జమకమ్
బీరార్ ఆయిల్ ఇండస్ట్రీస్.....వనకర్
ది బీరార్ స్వదేశ వనస్పతి.....స్వదేశ
భావనగర్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్.....ప్రభుత్
బ్రహ్మప్ప తవనప్పనవర్ (మైసూర్) ప్రైవేట్ లిమిటెడ్....కల్పబ్రహ్మప్ప తవనప్పనవర్ ప్రైవేట్ లిమిటెడ్.....బి.టి.
టి.ఎ.ఎమ్. వనస్పతి మ్యాన్యుఫేక్చరింగ్ వర్క్స్.....రతీ
ఇండ్ ఎసెంటిక్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ .ఎ.వి.
గణేశ్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.....వెస్ట్ క్వార్టరీ
హిందుస్తాన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్....రసోయి
హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్.....లీవర్
ఇండియన్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్.....లయన్
కలియనార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.....—
కుసుమ ప్రోడక్ట్స్ లిమిటెడ్.....కుసుమ
మార్గరీన్ & రిఫైనర్ ఆయిల్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్..ప్రకాశ్
సెట్టుపార్ కెమికల్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లి...కామధేను
మోది వనస్పతి మ్యాన్యుఫేక్చరింగ్ కంపెనీ.....కోదోకమ్
మైసూర్ వెజిటబుల్ ఆయిల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్....రామండి
పాలన్‌పూర్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్.....కంగారూ
రవి వెజిటబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్.....త్రిండామ్
రోహన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.....హనుమాన్
ఎస్.జి. వెజిటబుల్ ప్రోడక్ట్స్.....గోపాల్
శ్రీ జగదీశ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్.....ఆరుణ్
సోనైట్ ఫుడ్ ప్రోడక్ట్స్ కంపెనీ లిమిటెడ్.....బలాన్
స్వాయిక వనస్పతి ప్రోడక్ట్స్ లిమిటెడ్.....స్వాయిక
వనస్పతిక్ ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.....గ్రేస్
శాక ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.....వకాన్
తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్.....తుపార్
వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్.....ప్రకాశ్
వెజిటబుల్ విటమిన్ ఫుడ్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్....విటామిన్
వెస్టర్న్ ఇండియా వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్....వనస్పతి



మూల వ్యాధులకు.

ప్రతి చోట దొరుకును

DCS:12-10

ప్రకటన

భద్రాచలం లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వారిచే మిడ్వయి ఫారిపరీక్షయందు పాటు పొందిన అభ్యర్థులనుండి ఈ రియుతీ మెటర్నిటీ సెంటరులో ఖాళీకి రు. 85-2-55-1-65 జీతపు, కరువుభత్యము, మీద, పని చేయుటకు ది. 31-10-59 తేదీలోగా కోరుచున్నవి. అభ్యర్థులు తమ పూర్తి వివరాలనుము. వయస్సు, యోగ్యతలు, పర్యాయము అనుభవమున్నచో అదియు, వివరములు దరఖాస్తునందు తెలుపవలెను.

కె. వి. వి. రామారావు, బి.ఎ.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
తుండుపాక పంచాయితి, తిరుమలగిరి తాలూకా, నల్గొండ జిల్లా.

కావలెను

హైదరాబాద్‌లోని ఒక ఫ్యాక్టరికి ఒక ఎలెక్ట్రికల్ సూపరై వైజర్. ఒక ఎలెక్ట్రికల్ వైరిమెన్ కావలెను. ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటువారు జారీ చేసిన సరి ఫికేట్లు పొందియుండవలెను. ఫ్యాక్టరీలోని ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషనులు, ఎలెక్ట్రికల్ మోటార్లు వగైరాలను మస్తిలో నుంచుటయందు, పని చేయించుటయందు మంచి అనుభవము గలిగియుండవలెను. దరఖాస్తులు ఇంగ్లీషు వ్రాస్తూ, లోగడ అనుభవము, రోజు కనీస వేతనము వివరిస్తూ, బాక్సు నం. 8685 C/o ఆంధ్రపత్రిక, తంబు చెట్టి విధి, మద్రాసు-1, అడ్రసుకు వ్రాయగోరడమైనది.

శాస్త్రీయమైన GVR ఆయుర్వేద ఔషధములు తయారు

జి.వి.రెడ్డి అండ్ కో REGD.

కోటపాలపురం, తూ.గో.జిల్లా

మేహవాడ, నివామేహము, చర్మవ్యాధులకు ప్రత్యేక చికిత్స

కేటలాగు-సలహా దీచితం.

వాతరోగికి కోసం దొమ్మి

ఒకనిమృతి: సెషన్సువిచారణ

ఒంగోలు, అక్టోబరు 15: వాతరోగికి కుదరంచి బుచ్చిరాజు పాలపల్లిలో మే 17 వ రెండు హరిజన వర్గాలు దొమ్మికి దిగగా బి. చంద్రయ్య అనే అతను దనిపోయాడు. మరొకరికి గాయాలు తగిలాయి.

ఇప్పుడే కేసాన్ని సెషన్సులో విచారించాలని జ్యూడీషియల్ మెజిస్ట్రేటు మేజస్ట్రేటు శ్రీ. సి. వి. కామేశన్ నిర్ణయించారు. పి. ఛార్లెసు మరో 12 మందిని విచారిస్తారు.

కీర్తిశేషులైన పోలవరపు సీతారామయ్య

ఈ నెల 7 వ తేదీ సాయంకాలం 5 గంటలకు అకస్మాత్తుగా స్వర్గస్థులు కావడంతో మే మొక మంచి స్నేహితుని కోల్పోయాం. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాకయని కోరుచున్నాము. వారి కుటుంబానికి మా సానుభూతి.

ఇట్లు,
నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు.

1956కంపెనీలచట్టము విషయమై, మరియు

కర్నూలు నందలి రాయలసీమ వెజిటబుల్ ప్రొడక్టుస్ లిమిటెడ్ విషయమై, (పైచట్టములోనిసెక్షన్ 509 ప్రకారం పరించి) పై కంపెనీ క్రెడిటర్లు సమావేశము యీ క్రింది వ్యవహారములను పరిష్కరించుటకై 1959 నవంబరు 25 వ తేదీ బుధవారం సాయంత్రం 4-30 గంటలకు కర్నూలునందలి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో జరుపబడునని యీ నోటీసు ద్వారా తెలియపర్చడమైనది.

1. లిక్విడేటర్లు తయారుచేసిన ఆఖరు లెఖలను అంగుకొని, అంగీకరించి, ఆనుపరించుట.
2. కంపెనీ రద్దుచేయు విషయమై ఆలోచించుట.
3. ఇతరవిషయము లేవైనఆలోచించుట.

కర్నూలు, 14-10-59. } ఎన్. జయరామన్, జాయింటు లిక్విడేటరు.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం

నూతన పాలకవర్గం

కార్యనిర్వహణసమితి ఎన్నిక

విజయవాడ, అక్టోబరు 12: ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘసమావేశాలు 4 వ తేదీన శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య అధ్యక్షతన జరిగాయి. కార్యదర్శి నివేదిక సమర్పించారు.

1957 డిసెంబరు 15 న హైదరాబాదులో కార్యనిర్వహణ సమితిచేసిన నిర్ణయాన్ను అనుసరించి శ్రీ యస్. ఆర్. రంగనాథన్‌ను యావజ్జీవ గౌరవసభ్యులుగా ఎన్నుకున్నారు. ఆయనకు పట్టాని ఆమోదించారు.

సర్వసభ్యి సమావేశం శ్రీ వాగినేని వెంకయ్య అధ్యక్షతన ఆ సాయంత్రం జరిగినది. నూతన పాలకవర్గం ఎన్నుకున్నారు. ఉన్నవ లక్ష్మీనారాయణ, కళావెంకట్రావు, సుబ్బల్ల గంగాధర శాస్త్రి, ప్రభృతులను స్మరించి శ్రద్ధాంజలి ఘటించారు.

పాలకవర్గం:

అధ్యక్షుడు: శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఉపాధ్యక్షులు: శ్రీయుతులు: శ్రీధరవామన్ నాయక్, వాగినేని వెంకయ్య, అయ్యంకి వెంకటరమణయ్య, జమ్మాది లక్ష్మయ్య నాయుడు, కిల్లారి సుబ్బారావు, కార్యదర్శి: శ్రీ పాతూరినాగభూషణం. కోశాధికారి: శ్రీ వల్లూరు కేశవరావు, సంయుక్త కార్యదర్శి: శ్రీ కోదాటి నారాయణరావు, సహాయకార్యదర్శులు శ్రీ రా. సూర్యనారాయణశాస్త్రి, శ్రీ మహీధర జగన్నోహనరావు.

సభ్యులు:

శ్రీయుతులు: వెలుతురు పార్వతీశము, జయంతి కామేశ్వరరావు, పెమ్మరాజు బాపిరాజు, రుద్రరాజు నరసింహరాజు, నాగుల పల్లి సీతారామయ్య, మల్లెల శ్రీరామమూర్తి, కొమ్మనీ సీతారామయ్య, శ్రీమతి అయ్యదేవర బాలాత్రిపురసుందరమ్మ, అడుసుమల్లి శ్రీనివాసరావు, మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు, జాస్తి వెంకటనరసయ్య, నెల్లగా వెంకటప్పయ్య. మంత్రి శంకరరెడ్డి, పి.యస్. ఆర్. కె. అయ్యవారి శాస్త్రి, బత్తుల వెంకట్రామిరెడ్డి. కె. యస్. ప్రకాశం, టి. వి. రాఘవరావు, రేమిడిచర్ల వెంకటకృష్ణారావు, క్యాసుల ఉప్పలయ్య, బోయిన పల్లి వెంకటరామారావు, పంగళి వాసుమద్దాస్, చెలసాని కృష్ణారావు, ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య, కలవకొలను వెంకట్రామయ్య, సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి, యం. సత్యనారాయణ, కె. హెచ్. చెండిగిరి, కె. పవనకుమార్, మహమ్మద్ అబ్దుల్ హై, డి. యల్. ఆనందరావు, ఎం.పి. అనంతబుచ్చన్న, కె. ప్రపన్నాచార్యులు గారు. ఒక సంయుక్త కార్యదర్శిని, ఒక సహాయ కార్యదర్శిని, మిగిలిన పాలకవర్గ సభ్యులను ఎన్నుకొనేందుకు నూతన పాలకవర్గమున కథి కారమిచ్చారు.

కొత్తగా ఎన్నికైన ఈ పాలకవర్గ సభ్యులు వెంటనే సమావేశమై దినచర్య నిర్వహణ సమితి నెన్నుకొన్నారు.

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు (అధ్యక్షులు), శ్రీయుతులు: శ్రీధరవామన్ నాయక్, అయ్యంకి వెంకటరమణయ్య (ఉపాధ్యక్షులు), శ్రీ పాతూరి నాగభూషణం (కార్యదర్శి), శ్రీ కోదాటి నారాయణరావు (సంయుక్త కార్యదర్శి), శ్రీ వల్లూరి కేశవరావు (కోశాధికారి), శ్రీయుతులు కొమ్మనీ సీతారామయ్య, అడుసుమల్లి శ్రీనివాసరావు, మల్లెల శ్రీరామమూర్తి, ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య, మహమ్మద్ అబ్దుల్ హై, ఎం. పి. అనంతబుచ్చన్న, కె. హెచ్. చెండిగిరి, సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి గారలు (సభ్యులు).

పెదకూరపాడులో భూకంపం

పెదకూరపాడు, అక్టోబరు 16: మొన్న రాత్రి గం. 12-55 లకు ఇప్పుడు భూకంపనము జరిగింది. చుట్టుపట్ల గ్రామాలలో కూడా ఇదేమాదిరిగా జరిగింది. కొన్ని సెకండ్లు భూమి కంపించి ఇండ్ల తలుపులు రేకులు తాళములు, కిటికీ రెక్కలు కొట్టుకున్నాయి. వెంటనే గృహస్థులు లేచి కలవరం చెంది గృహాలను పరిశీలించారు. ఒకటి రెండు చోట్ల అదే సమయానికి గోడలుకూడా పడిపోయినవని అంటున్నారు. దీనితో బాటు పెద్ద ధ్వనికూడా వినిపించింది. లోగడకూడా ఒక పర్యాయము ఇలా జరిగిందని అనుకుంటున్నారు.

కొండల అగ్రహారంవద్ద వరాహనదికి వంతెన

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, అక్టోబరు 17: కొండల ఉరుట్ల పంచాయితీ సమితి ప్రాంతంలోని కొండల అగ్రహారంవద్ద వారాహనదిపై వంతెనకు గురువారంనాడు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. నరసపట్టణం అభివృద్ధి కేంద్రంలోని పడిగుమ్మలవద్ద ఒక వంతెనకు ఆర్థికమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ వంతెన నిర్మాణానికి రు 260 వేలు అయినది.

ఈ రెండు పథకాలూ శాసనసభ్యుడు రాజాసాగి సూర్యనారాయణరాజు అధ్యక్షతన జరిగాయి. ఈ జిల్లాలో మొత్తం 16 వంతెనలు నిర్మించే కార్యక్రమంలో ఈ ప్రణాళిక కాలంలో ఇంతవరకూ ఏడు వంతెనల నిర్మాణం పూర్తి అయినది. తాండవా, వారాహ నదులకు వంతెనలు నిర్మించితే తూర్పు గోదావరి, విశాఖ జిల్లాల మధ్య ప్రాంతాలనుంచి ఇతర ప్రాంతాలకు వాణిజ్యం అభివృద్ధి కాగలదు అన్నారు. ఈ జిల్లాలో నిటారు పనులు అభివృద్ధికి గల అవకాశాలను దర్యాప్తు చేయించేందుకు ప్రత్యేక పబ్లిక్ వర్క్స్ డివిజన్ ఏర్పాటు చేయించ వలసినదిగా ఆర్థిక మంత్రి రాజాసాగి సూర్యనారాయణరాజు విజ్ఞప్తి చేశారు.

రహదార్లశాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ పాయాజీరావు ఇట్లా చెప్పారు: "ఇప్పుడు ఈ వంతెన ప్రారంభోత్సవం, మరొక వంతెన నిర్మాణం జరిగడంతో కాకినాడ, ఏలేశ్వరం. ఎర్రపీర మన్యప్రాంతాలకు రాకపోకలు సులభమవుతాయి. ఈ జిల్లాలో ఇక నిర్మించవలసిన 9 వంతెనలలో ఏడు వంతెనల నిర్మాణం ఈ యేడే జరుగుతుంది."

ఆంధ్రప్రదేశ్‌లో రవాణా సౌకర్యాల అభివృద్ధి విషయంలో గత అయిదారు సంవత్సరాలలో చాలా కృషి జరిగినదని మంత్రి అన్నారు. ప్రజల సహకారంతో వివిధ రంగాలలోనూ అభివృద్ధి పనులు జరుగుతున్నవి. మూడు పంచవర్ష ప్రణాళికల ఆఖరుకు జిల్లాలకు పాలిటెక్నిక్ శిక్షణ కేంద్రం ఏర్పడుతుందని కూడా ఆరోగ్య మంత్రి చెప్పారు.

మంత్రితో పర్యటనలో జిల్లా ప్రణాళికాధికారి శ్రీ తిరుమలాచారి పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల నుంచి ఉద్యోగులకు రక్షణ

సామర్లకోట పౌరసభ విజ్ఞప్తి

సామర్లకోట, అక్టోబరు 18: పురపాలక సంఘ ఉద్యోగులకూ, తదితర ఉద్యోగులకూ సాయుధ కమ్యూనిస్టుల వల్ల ప్రమాదమేమీ జరగకుండా గట్టి బాట్లు చేయవలసినదిగా ఈ నెల 8 వ తేదీన జరిగిన బహిరంగసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. డా॥ బి. వెంకటరాజు అధ్యక్షత వహించారు.

పురపాలక సంఘంలోని ఒక ఉద్యోగి పల్లా పురపాలకసంఘం అధ్యక్షుడు గుంగుడుచేగా వ్యవహరించినందుకు సామర్లకోట మండల కాంగ్రెసు సంఘాల సంయుక్త సమావేశం గట్టిగా ఆక్షేపణ తెలియజేసింది. సానికకమ్యూనిస్టుల దౌర్జన్యాలవల్ల ఉద్యోగులకు ప్రమాదం జరగకుండా వెంటనే తగు కట్టుబాట్లు చేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం నకళ్ళను స్థానిక పరిపాలనాశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కూ, మంత్రికి, జిల్లా కలెక్టరుకూ పంపించారు.

పురపాలక సంఘం కార్యాలయాలలోనే ఒక ఉద్యోగిని అగ్యతుడు అనరానిమాటలు అన్నారట. ఆ సంగతిని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. స్థానిక సబ్ ఇన్‌స్పెక్టరు దర్యాప్తు చేస్తున్నారు.

అంతకుముందు, అప్పటి కమ్యూనిస్టులుగా ఉంటున్న ఉద్యోగిని ఒక భవనం స్థానాన్ను ఆమోదించి పంపించవలసినదిగా అధ్యక్షుడు కోరారట. అందుకు ఆ ఉద్యోగి అంగీకరించలేదట. ఇప్పుడు ఆ ఉద్యోగి పురపాలకసంఘ కార్యాలయం మేనేజరుగా ఉంటున్నారు. తనను కమ్యూనిస్టులు ఏమి చేసారోనని భయపడి, ఇక్కడనుంచి ఇంకొక చోటికి బదిలీ చేయించుకుందామని ఇప్పుడు వారు సెలవులో వెళ్ళారు.

ఈ సంఘటనల కారణంచే పైన వివరించినట్లు ప్రభుత్వానికి మండల కాంగ్రెసు సంఘాలూ, బహిరంగసభా విజ్ఞప్తి చేసినవి. (స్వ. వి)

బియ్యంలో రాళ్లుకలిపితే నేరంకాదా?

గుంటూరు, అక్టోబరు 12: "పాలలో నీళ్లుకలిపి అమ్మితే నేరం. మరి పప్పులలో, బియ్యంలో రాళ్లు, పుట్టగడ్డలు, కలిపితే నేరంగా పరిగణించవద్దా?" అని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడోర్కొడపాల పరిషత్ సంఘంవారు నెలకొల్పిన కేంద్రానికి ప్రారంభించేస్తూ ప్రశ్నించారు.

రాజధానిలో గోధుమల పంపిణీ

హైదరాబాద్ కార్పొరేషన్ సూచన

హైదరాబాద్, అక్టోబరు 16: పంచదారవలెనే, గోధుమ పంపిణీని కూడా కార్పొరేషన్ చౌకధరుకాణాలకు సప్లయిచేసినట్లయితే ధరలు అదుపులోకి వచ్చి పరిస్థితి కుదుట పడుతుందని హైదరాబాద్ కార్పొరేషన్ సమావేశ సంఘం ప్రకటించారు.

పంచదారపంపిణీని చౌకధరుకాణాలకు సప్లయిచేసినతరువాతి పురపాలకులు, ఉద్యోగులు, ప్రజల సహకార ఫలితముగా ధర పెరుగుదల అదుపులోకి వచ్చినట్లు ఆ ప్రకటనలో తెలియజేశారు.

'అపరాజిత' కథా రచయితకు సన్మానం

హైదరాబాదు, అక్టోబరు 18: సవ్యసాచి సమితివారిచే 1958 లో ఉత్తమ కథారచయితగా ఎన్నికైన శ్రీ రంగారావుకు అక్టోబరు 18 తే సాయంత్రం 6 గం బర్కత్ పురాలోని ఆంధ్రయువతి మండలి హాల్లో 'ప్రసన్నకుమారి' బహుమతిని అందజేస్తారు. సభకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు. కథా పరిష్కార సంఘాధ్యక్షుడు శ్రీ టి. కృష్ణమోహనరావు కథలను పరిశీలించిన విధానము వివరించేస్తారు. ఈసందర్భంలో సమితి తాలూకు నాటకవిభాగం వారు 'వెలుగు నీడలు' నాటకాను ప్రదర్శిస్తారు.

ఆంధ్ర యువతీ మండలి వార్షికోత్సవం

హైదరాబాద్, అక్టోబరు 16: ఆంధ్ర యువతీ మండలి 24 వ వార్షికోత్సవం శ్రీమతి ఇల్లెందు సరస్వతీదేవి అధ్యక్షతన సోమవారం జరిగింది.

శ్రీయుతి వై. సీతాకుమారి స్వాగతం చెప్పుతూ మండలిని పైకి తీసుకొని రావటానికి శ్రీమతి సరస్వతీదేవి కృషిని ప్రశంసించారు. మండలి అధ్యక్షురాలు శ్రీమతి నీలం సంజీవరెడ్డి పథ్యాభ్యుదయాలని పుష్పసాలలం కృతులు చేశారు. కార్యదర్శిని శ్రీమతి ఎ. శ్యామలాదేవి వార్షిక నివేదిక చదివారు.

శ్రీమతి సరస్వతీదేవి అధ్యక్షోపన్యాసంలో ఇంకా ఎక్కువ కృషిచేసి మండలిని ఇంకా అభివృద్ధిలోకి తీసుకొని రావాలని కార్యనిర్వాహకులను కోరారు.

ఆంధ్రప్రదేశ్ సంఘ సంక్షేమ మండలి అధ్యక్షురాలుగా నియుక్తులైన [illegible] శ్రీమతి [illegible] ప్రతినిధులు స్వాగత ఉపన్యాసాలు [illegible] సభ్యులుగా రామ్మనంది [illegible] అన్ని [illegible] అధ్యక్షురాలు [illegible] ఒక సంఘ సభ్యులను ఎన్నుకోటం చేయించవలసినదిగా [illegible] సభ్యులు. (స్వ. వి.)

ఆయుర్వేద వైద్యుల సమోదు

విజయవాడ సభలో వివరణ

విజయవాడ, అక్టోబరు 10: ఆయుర్వేద వైద్యుల సమోదు దరఖాస్తులను ప్రభుత్వానికి పంపించే సందర్భంలో వైద్యుల వయస్సు నిర్ణయం వ్యవహారంలో వస్తున్న చిక్కులను ఆయుర్వేద మహామండలి శాఖా సంస్థల కార్యదర్శుల సభలో శ్రీ కవిరాజ్ మోహన్ వివరించారు. ఈ నెల 2 వ తేదీన జరిగిన ఈ సభకు ఆయుర్వేదాచార్య శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. మహామండలి సభ్యులైన పదివేల మంది ఆయుర్వేద వైద్యుల సమోదు దరఖాస్తులు ప్రభుత్వానికి పంపించడానికి ఇంకా ఆరు నెలలయినా పడుతుందని కవిరాజ్ మోహన్ అన్నారు. సమోదు చేయించే వ్యవహారానికి సంబంధించిన పనులన్నీ ఎప్పటికప్పుడు జరిపించే అధికారం ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యదర్శి శ్రీ కవిరాజ్ మోహన్‌కు ఇస్తూ సమావేశంలో తీర్మానం చేశారు.

శ్రీ ఆకుల నరసింహారావుకు సన్మానం

మద్రాసు, అక్టోబర్ 16: మద్రాసులోని చలనచిత్ర నటీనటులు దర్శకనిర్మాతలు కలసి ప్రసిద్ధ రంగస్థల చలనచిత్ర కళాకారుడు అయిన శ్రీ ఆకుల నరసింహారావుకు సన్మానం జరిపారు. అంజలీపిక్చర్స్ కార్యాలయావరణంలో జరిగిన ఈసభకు శ్రీ చిత్తూరు నాగయ్య అధ్యక్షత వహించారు.

అంజలీపిక్చర్స్ అధిపతి, సంగీత దర్శకుడు అయిన శ్రీ ఆదినారాయణరావు స్వాగతంచెప్పారు. పక్కబాయి నాటకానికి సంగీత రచయితగా ఆంధ్రనాటక రంగంలో సర్వుల గౌరవాభిమానాలనూ చూరగొన్న శ్రీ ఆకుల సంగీతదర్శకుడుగాను గాయకుడుగాను నటుడుగాను నాటకరంగానికి ఎంతో సేవచేసినవారని నాగయ్య ప్రశంసించారు. శ్రీయుతులు పి. పుల్లయ్య ఘంటసాల, ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, లింగమూర్తి, ఎస్. వి. రంగారావు మొదలగువారంతా సన్మానితుని అభినందించారు. సన్మాన సంఘం తరపున శ్రీ ఆదినారాయణరావు ఆయనకు చందన తాంబూలాలు సమర్పించి సత్కరించారు. తరువాత శ్రీ నరసింహారావు గానసభచేశారు.

ఆయుర్వేద వైద్యుల సమోదు

విజయవాడ సభలో వివరణ

విజయవాడ, అక్టోబరు 10: ఆయుర్వేద వైద్యుల సమోదు దరఖాస్తులను ప్రభుత్వానికి పంపించే సందర్భంలో వైద్యుల వయస్సు నిర్ణయం వ్యవహారంలో వస్తున్న చిక్కులను ఆయుర్వేద మహామండలి శాఖా సంస్థల కార్యదర్శుల సభలో శ్రీ కవిరాజ్ మోహన్ వివరించారు. ఈ నెల 2 వ తేదీన జరిగిన ఈ సభకు ఆయుర్వేదాచార్య శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. మహామండలి సభ్యులైన పదివేల మంది ఆయుర్వేద వైద్యుల సమోదు దరఖాస్తులు ప్రభుత్వానికి పంపించడానికి ఇంకా ఆరు నెలలయినా పడుతుందని కవిరాజ్ మోహన్ అన్నారు. సమోదు చేయించే వ్యవహారానికి సంబంధించిన పనులన్నీ ఎప్పటికప్పుడు జరిపించే అధికారం ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యదర్శి శ్రీ కవిరాజ్ మోహన్‌కు ఇస్తూ సమావేశంలో తీర్మానం చేశారు.

సహకార సేద్యంపై వ్యతిరేక ప్రచారం

3000 గ్రామాలలో జరపాలని జనసంఘ నిర్ణయం

రాజమండ్రి, అక్టోబరు 5: 200 నియోజక వర్గాలలోని 8,000 గ్రామాలలో వయోజనులు వలంటీర్ల చేత సహకార వ్యవసాయానికి వ్యతిరేకంగా వ్యవసాయదారులలో ప్రచారంచేయించాలని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనసంఘం కార్యవర్గం తీర్మానించింది. శ్రీ అవసరాల రామారావు సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జి. ఎమ్. టాగూర్, వి. ఎల్. ఎల్. వెంకట్రామయ్య, జి. ఎస్. పి. రెడ్డి, ఎమ్. రామలింగం, బుద్ధిపర్తి కోటరత్నం, ఎ. లక్ష్మీనారాయణ, రంజయ్య, కె. ఎల్. నరసింహం, పి. రామాచారి, పత్తా నాగరాజు, భీమిడిపాటి వెంకటరత్నం, కొల్లిపర వెంకటేశ్వరరావు, జి. వి. ఎల్. నరసింహం పాగి సీతారామరాజుగారలు సమావేశానికి వచ్చారు.

ప్రధాని నెహ్రూ పదేశంగా విధానానికి విరుద్ధంగా భారతీయ జనసంఘం దేశమంతటా ఆందోళన సాగిస్తుందని శ్రీ టాగూరు చెప్పారు.

సాయంకాలం శ్రీ పత్తా నాగరాజు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు అవసరాల రామారావు, డి. ఎస్. పి. రెడ్డి, వి. వి. నరసింహం, కొల్లిపర్ల వెంకటేశ్వరరావు గారలు కాంగ్రెసు సంకల్పించిన సహకార వ్యవసాయ విధానాన్ని విమర్శించారు.

భారతి సరిహద్దులపై చైనా దాడులను ఒక తీర్మానంలో ఖండించారు. ఉత్తరి సరిహద్దు రక్షణ బాధ్యతఅంతా సైన్యానికి ఒప్పజెప్పి బలపరిచేదిగా భారతి ప్రభుత్వాన్ని కోరారు. సదరు సరిహద్దులపై దాడిచేస్తున్న కమ్యూనిస్టు చైనా సమర్థిస్తున్న భారతీయ కమ్యూనిస్టుల వైఖరిని విమర్శించి, ఆ పార్టీని అదరించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పురపాలక సంఘాల ఎన్నికలలో జనసంఘం అభ్యర్థులను బలపరిచిన వారందరికీ కృతజ్ఞత తెలియజేశారు. దక్కిన కొరతి నివారణకు పేలుగా సరుకు పుష్కలంగా విడుదల చేయించ వలసినదిగా ప్రభుత్వానికి సూచించారు. ఆహారధాన్యాల నిల్వలను అదుపులో పెట్టే [illegible] తీర్మానంలో "కొత్తపార్టీ" అని వాడినా ఉద్దేశం స్వతంత్ర పార్టీయేనని ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులలో ఒకరు చెప్పారు. కొత్తపార్టీ గురించి కచ్చితంగా [illegible]

రాజమండ్రిలో మార్కెటింగ్ కేంద్రాలలో సహకార కేంద్రబ్యాంకుశాఖలు

ఈ సంవత్సరం 25 ఏర్పాటు చేయాలని యోచన

హైదరాబాద్ అక్టోబరు 17: ఆంధ్రప్రదేశ్‌లోని మార్కెటింగ్ కేంద్రాలన్నింటిలో సహకార కేంద్రబ్యాంకులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

ఈ పథకమును ప్రభుత్వము ఆమోదించినట్లయితే ఈ సంవత్సరం వివిధ మార్కెటు కేంద్రాలలో 25 సహకార కేంద్రబ్యాంకుల శాఖలను ఏర్పాటుచేస్తారు.

మొదటి సంవత్సరం సబ్బండికర్పుల క్రింద ఒక్కొక్క బ్రాంచికి నెలకు రు 200 ల చొప్పున ప్రభుత్వము సహాయం ఇస్తారు. రెండవ సంవత్సరం నాటికి పై మొత్తంలో రెండువంతులు మూడవ సంవత్సరంలో మిగతా సహాయం ఇవ్వవలసారు. అతిరు వాతి సిబ్బందికర్పులను బ్రాంచీయే భరించవలసి వుంటుంది.

తాటిబెల్లం సహకారసమాఖ్య రిజిస్ట్రేషన్

హైదరాబాద్, అక్టోబరు 12: పశ్చిమ గోదావరిజిల్లా, నిడదవోలు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తాటిబెల్లం సహకార సమాఖ్య రిజిస్టరు అయింది. ఈ సమాఖ్యలో సహకార సంస్థల జాయంటు రిజిస్ట్రారు (తాటిబెల్లం) పరిశీలన జాయంటు డైరెక్టరు డాక్టరు ఆర్. వి. రావు అధికారిత్వ డైరెక్టర్లుగా నియమితులైనారు.

అలంపురం వ్యవసాయ సహకార సంఘం రిజిస్ట్రేషన్ రద్దు

హైదరాబాద్, అక్టోబరు 16:— మహబూబ్‌నగరం జిల్లా అలంపురం తాలూకా అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ అసోషియేషన్ లిమిటెడ్ రిజిస్ట్రేషన్‌ను సహకార సంస్థల జాయంటు రిజిస్ట్రారు రద్దుచేశారు. అక్టోబరు 25 నుండి ఈ పుత్తిర్వు అమల్లోకి వస్తుంది.

సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రారు (మహబూబ్‌నగర్) లిక్విడేటరుగా పనిచేస్తారు.

ఈ అసోషియేషన్ చేస్తున్న పనులు గురించి విచారణ జరిపినమీదట అధికారులు ఈ నిర్ణయానికి వచ్చారు. డైరెక్టర్లుగానీ, సభ్యులుగానీ ఈ సంస్థ సరిగా నడుపుటయందు ఆసక్తిని చూపించకపోవడమే ఈ విచారణలో తేలింది. ఈ సంఘం ప్రభుత్వానికి తగుర్ సెలవరకు ఋణపడి వుంది.

అంతర్జాతీయ సహకార దినం

హైదరాబాదు, అక్టోబరు 16: నవంబరు 7-వ తేదీన హైదరాబాదు సెంట్రల్ కో-ఆపరేటివు యూనియన్ అంతర్జాతీయ సహకార దినోత్సవం జరుపుతారు. దింతోపాటు అఖిలభారత సహకార వారమును కూడా ప్రారంభించి నవంబరు 13 వరకు నిర్వహిస్తారు.

గుంటకల్లు పురపాలక సంఘం అధ్యక్షుడుగా శ్రీ మహమ్మద్ దావూద్ ఎన్నిక

గుంటకల్లు, అక్టోబరు 17: ఈ నెల 15 వ తేదీన జరిగిన గుంటకల్లు పురపాలక సంఘం కొత్తసభ్యుల సమావేశంలో శ్రీ మహమ్మద్ దావూద్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సమావేశానికి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఖాజామహబూబ్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. పురపాలక సంఘం అధ్యక్షుడి పదవికి శ్రీ మహమ్మద్ దావూద్ పేరును శ్రీ రామచంద్ర గౌడ్ ప్రతిపాదించారు. శ్రీ మహదేవప్ప బలపరిచారు. శ్రీ దావూద్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మొత్తం 24 గురు సభ్యులకు 17 గురు సభ్యులు సమావేశానికి వచ్చారు.

ఖమ్మంజిల్లాలో భూకంపం

ఖమ్మం మెట్టు, అక్టోబరు 16: ఈ నెల 12 వ తేదీ రాత్రి ఒక్క ఖమ్మం పట్టణంలో మాత్రమేగాక భూకంపం సంభవించినట్లు వార్తలు వచ్చినవి. కొన్ని గ్రామాలలో ఇంట్లో వాకిళ్లూ ఊగినట్లు డిసవటం, భూమిలో పెద్ద ఉరుములూ గర్జనలూ వరుగతి వినబడుతున్న ధ్వనులు వినిపించినట.. (స్వ. వి.)

"భారతీయ తత్వప్రచార్" పత్రిక

గుంటూరు, అక్టోబరు 12: "భారతీయ తత్వప్రచార్" అనే పేరుతో పత్రికా పత్రిక నొకటి ప్రచురించేందుకు శ్రీ వి. రామారావు ఇటవల జిల్లా మేజిస్ట్రేట్ వద్ద డిక్లరేషన్ దాఖలుచేశారు.

ఈ పత్రిక శ్రీ రామారావు సంపాదకత్వాన వెలువడుతుంది. "భారతీయ తత్వప్రచారసమితి" వారం వారం ఈ పట్టణంలో ప్రచురిస్తున్న కరపత్రమే తరువాత పత్రికగా వెలువడుతుందని సమితి నిర్వాహకుడు శ్రీ ఎం. గిరిధరరావు ప్రకటించారు. (స్వ. వి.)

సమితి ఆహార వ్యవసాయ సంస్థ

రోం సమావేశానికి శ్రీ పాటిల్ హాజరు

న్యూఢిల్లీ, అక్టోబరు 16: రోమ్‌లో జరుగనున్న సమితి ఆహార వ్యవసాయ సంస్థ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ఈ నెల ఆఖరువారంలో బయలుదేరి వారాంతపు భారతాని భారిస్తున్నారు. ఈ సమావేశం మూడు వారాల పాటు జరుగుతుంది.

ఈ సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధి వర్గానికి శ్రీ పాటిల్ నాయకత్వం వహిస్తారు. ప్రతినిధి వర్గంలోని ఇతర సభ్యులు: పాటియాలా మహారాజా, రాజాసురేంద్ర సింగ్ (వలఘర్), భారతి ప్రభుత్వ వ్యవసాయోత్పత్తి సలహాదారు శ్రీ కె. వి. వి. కామయ్య, ఎన్ సెన్సస్ కమిషనర్, కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ఆర్థిక గణాంక వ్యవహారాల సలహాదారు శ్రీ ఆర్. యన్. పోదువాల్.

ఆహార వ్యవసాయ విషయాలలో ప్రపంచ పరిస్థితి, దృక్పథము, జనాభా దృష్ట్యా ఆహారోత్పత్తి, విదేశీ జనాభాల ఆర్థిక పరిస్థితి, వ్యవసాయ ధరల స్థిరీకరణ, మొదలైన అంశాల సమావేశం చర్చించవచ్చు.

ఇంకా సమావేశం, ఆకలి విముక్తి ఉద్యమ పంథ, మంచి విత్తనాల ఉత్పత్తి, పంపిణీలను గురించి కూడా పరిశీలించవచ్చు.

ఈ సమావేశంలో పాల్గొన్న మీదట, శ్రీ పాటిల్, వాషింగ్టన్ వెళ్ళి ఈ దేశంలో దాదాపు 50 లక్షల టన్నుల నిల్వలతో ఆహార బ్యాంకు ఏర్పాటు చేయటానికి

భారత పాకిస్తానుల సరిహద్దు చర్చలలో తొలి ఘట్టం సమాప్తం

సఫలం కాగలవని నాయకుల ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబరు 17: భారత పాకిస్తానుల సరిహద్దు వివాదాల పరిష్కార ప్రయత్నంలో ఉభయదేశాల ప్రతినిధులు ఇక్కడ జరిపిన సంభాషణలు సమాప్తమైనవి. ఒండొరులు పైఖరి సానుభూతితో సమగ్రంగా అవగతం చేసుకొనడం జరిగినది.

తమ సంభాషణలు కొనసాగించడానికి ఉభయదేశాల ప్రతినిధివర్గాలు నేటి రాత్రి ఢాక్కా వెళ్లారు.

బయలుదేరడానికిముందు హాలం విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తమ "సంభాషణలు సఫలం కాగలవనే ఆశాభావం ఉభయ ప్రతినిధివర్గాల నాయకులకు అధికంగా ఉన్న"దని పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ కె. ఎమ్. షేక్ ప్రకటించారు.

ఉభయ దేశాల ప్రతినిధులు నేటి ఉదయం ఇక్కడ మూడు గంటలసేపు చర్చలు జరిపారు. జనరల్ షేక్, భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ కూడా కొలది సేపు ఆ చర్చలలో పాల్గొన్నారు.

ఒప్పందం కుదుర్చుకొనే ప్రయత్నం ఎంతమటుకు సాగింది తెలియదు. అయితే సరిహద్దులో తుపాకి కాల్పుల సంఘటనలు, అక్రమవాణా నిరోధక చర్యలు, ప్రయాణానుమతి పత్రాల సమస్య, సరిహద్దు వాణిజ్యం మున్నగు విషయాలు గురించి ఉభయపక్షాలవారు ఒండొరుల వైఖరిని ఇతోధికంగా అర్థం చేసుకొనడంలో కృతకృత్యులైనారు.

ప్రతినిధులు ఢాక్కాలోను, షిల్లాంగులోను తమ చర్చలు కొనసాగిస్తారు. వారు అక్టోబరు 19వ తేదిని షిల్లాంగ్ దర్శించనున్నారు. తిరిగి అక్టోబరు 21వ తేదిని న్యూఢిల్లీ చేరుకొని సంభాషణలు కొనసాగింప గలరు.

"మా చర్చలు సఫలం కాగలవని మేము ఉభయులం కూడా అధికంగా ఆశిస్తున్నాము. ఉభయపక్షాలవారు ఒండొరుల పట్ల సద్భావంతో ఉన్నారు. సామరస్యపూరితమైన విధంగా ఒప్పందం జరుపుకోవాలని అధికంగా కోరుతున్నా"రని కూడా జనరల్ షేక్ విలేఖరులతో చెప్పారు.

తుపాకి కాల్పుల నివారణ

ఢిల్లీ సంభాషణలు ఏ విధంగా కొనసాగినవని విలేఖరులు ప్రశ్నించారు. రెండు పరిశీలక సంఘాలను ఏర్పాటు చేసినట్లు "సరిహద్దులో అనవసరము నిరర్థకము అయిన తుపాకి కాల్పుల నివారించడానికి తగిన నిబంధనావళిని ఒక సంఘం రూపొందించిన"దని జనరల్ షేక్ చెప్పారు. ఈ నిబంధనలను ఉభయ ప్రతినిధి వర్గాల నాయకులు ఆమోదించవలసి ఉన్నదని ఆయన సూచించారు.

"సరిహద్దులో శాంతియుతమైన పరిస్థితులు నెలకొనే ఉద్దేశ్యంతో మా డానికి, శత్రుత్వం వైరుధ్యం ఏర్పడడానికి దోహదమిచ్చే పలాంటి అవాంతర సంఘటనలు కొనసాగకుండా చూడడానికి ఈ నిబంధనావళి ఉపకరిస్తుం"దని సర్దార్ స్వరణ్ సింగ్ చెప్పారు.

సరిహద్దుల్లో సక్రమమైన వాతావరణం అవసరం

కలకత్తా, అక్టోబరు 18: సరిహద్దులలో సక్రమమైన వాతావరణం నెలకొల్పడం అవసరమని జనరల్ షేక్, సర్దార్ స్వరణ్ సింగ్ కూడా నేటి రాత్రి ఇక్కడ కొక్కా చెప్పారు.

ఉభయులు ఢాక్కాలో తమ సంభాషణలు కొనసాగించడానికి వెళ్ళుతూ ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు.

తాము ఇంతవరకు జరిపిన సంభాషణలు "సంతృప్తికరంగా ఉన్న"వని వారు చెప్పారు.

[redacted]

ప్రస్తుతం [redacted] పు తున్న చర్చలు సరిహద్దు సమస్యలకు మాత్రమే పరిమితమైనవని స్పష్టపరచుతూ అయినప్పటికీ ఉభయ దేశాలకు సంబంధించిన ఏ విషయం గురించి అయినా చర్చించడానికి మేము సంసిద్ధంగా ఉన్నా"మని కూడా వారు తెలిపారు.

ప్రయాణాలమీదఉన్న నిర్బంధాలు సడలించే విషయాన్ని పరిశీలిస్తున్నారా అని పత్రికావిలేఖరులు ప్రశ్నించగా "మా సంభాషణలు ఇంకా ఆదశకురాలే"దని సర్దార్ స్వరణ్ సింగ్ చెప్పారు. సరిహద్దులలో సక్రమమైన వాతావరణం నెలకొనేటట్లు చేయడంపైనే అంతా ఆధారపడి ఉన్నదని ఆయన సూచించారు. సరిహద్దుకు ఇరువంకలా శాంతియుతమైన వాతావరణం నెలకొంటే సమస్యలలో అధికభాగం పరిష్కృతం కాగలవని సర్దార్ స్వరణ్ సింగ్ అన్నారు.

"మా సంభాషణల ఫలితంగా అలాంటి పరిస్థితులు నెలకొనగలవని ఆశిస్తున్నాము. అనుకూలాలకు సందేహాలకు ఎడమివ్వని సక్రమమైన వాతావరణం సరిహద్దుకు ఇరువంకలా నెలకొనేటట్లు చేయడానికి ఉభయ ప్రతినిధివర్గాలు కృషిచేయగలవని జనరల్ షేక్ చెప్పారు.

ఈవిధంగా అంచెలవారీగా సంభాషణలు జరపడానికి ప్రత్యేకమైన కారణం ఏమైనా వున్నదా అని విలేఖరులు ప్రశ్నించగా సర్దార్ స్వరణ్ సింగ్ ఇలా అన్నారు: "ఢిల్లీలో ప్రారంభమైన సంభాషణలను కొనసాగిస్తున్నాము. తూర్పుపాకిస్తాన్ రాజధాని ఢాక్కాలోను, షిల్లాంగ్‌లోను సంభాషణలు జరుపుతాము. స్థానిక వ్యవహారాలు ఏమైనా తర్పుకు వచ్చితే స్థానికాధికారులను సంప్రతించడం సాధ్యం అవుతుంది."

సరిహద్దులో శాంతియుతమైన వాతావరణం నెలకొనేటట్లు చేయడంలో పత్రికలబాధ్యతకూడా అధికమని నాయకులు ఇద్దరు చెప్పారు.

వారు ఇక్కడినుంచి విమానంలో 2 గంటలకు ఢాక్కా వెళ్లారు.

ఢాక్కా రాక

ఢాక్కా, అక్టోబరు 18: భారత పాకిస్తానుల ప్రతినిధి వర్గాలు నేటి ఉదయం ఇక్కడికి చేరుకొన్నారు.

సరిహద్దు ప్రాంతాలు ఏమీ దర్శించదగినవి, దర్శించదగినవి అవసరం లేదని భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ విలేఖరులతో చెప్పారు.

నెహ్రూ, నూన్ ఒప్పందం గురించి ప్రశ్నించగా దానిని గురించి చర్చిస్తున్నట్లు, ఉభయ ప్రధానులు జరుపుకొన్న ఒప్పందాన్ని అమలుపరచాలనే ఉభయదేశాల ప్రభుత్వాలు కోరుతున్నట్లు ఆయన చెప్పారు.

ఉభయ ప్రతినిధి వర్గాలు అక్టోబరు 20 నాటికి ఢాక్కాలో ఉంటారని పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ షేక్ అన్నారు. షిల్లాంగ్ దర్శించవచ్చు. ఢిల్లీకి అక్టోబరు 22 వ తేదీ తిరిగి వెళ్లుతారనికూడా ఆయన చెప్పారు.

స్థానిక స్వపరిపాలన కేంద్ర మండలి

ఈ 22 నుండి హైదరాబాదులో సమావేశం

హైదరాబాదు, అక్టోబరు 17: స్థానిక స్వపరిపాలనా కేంద్ర మండలి అయిదవ మహాసభ హైదరాబాదులో అక్టోబరు 22 నుండి 26 వరకు జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆహ్వానంపై జరుగుతున్న ఈ సమావేశానికి కేంద్ర ఆరోగ్య, స్వపరిపాలనా మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సభలను ప్రారంభిస్తారు. స్థానిక స్వపరిపాలనకు సంబంధించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు సమావేశంలో పాల్గొంటారు.

స్థానిక సంస్థల ఆర్థిక వనరులు, మంచినీటి సరఫరా, డ్రయినేజి పథకాలకు కేంద్ర సహాయం, స్థానిక సంస్థలలో అభివృద్ధి పథకాలు, మునిసిపలు రోడ్లు అభివృద్ధి, ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు దర్శనీయాంశములలో వున్నాయి.

కార్పొరేషన్లకు సమూలా బిల్లును రూపొందించే విషయం కూడా చర్చకు రాబచ్చును.

పంచాయతీలకు సంబంధించిన సమస్యలు, బడ్జెటు తయారు చేయుటలో పంచాయతీ అధికారాలు పంచాయతీ పాలన అధికారం, అనధికారులకు శిక్షణ మొదలయిన అంశాలుగూడా మహాసభ పరిశీలనాంశాలలో వున్నాయి.

అధిక ఆహారోత్పత్తికి ఫోర్డ్ ప్రవీణుల సూచనలు

తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో మొత్తంగా అమలుకు ఢిల్లీ ఆలోచన

న్యూఢిల్లీ, అక్టోబరు 17: నిర్ణీతమైన ప్రాంతాలలో అధికాహారోత్పత్తికి తీవ్ర కృషి జరిపేందుకై ఫోర్డ్ సంస్థ వ్యవసాయోత్పత్తి బృందంచేసిన సిఫారసులను మొత్తంగా అమలు పరచడం గురించి భారతప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖ ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

తృతీయ పంచవర్ష ప్రణాళికాలంలో పరిపడకొండుకోట్లటన్నుల ఆహార ధాన్యాలను పండించాలంటే పరిట బాగా పండగల ఆశాభావం కలి[illegible]

[illegible] సుదూర ప్రాంతాలలోకూడా ఈ పథకాన్ని అమలుపరచి ఫలితాలు చూడవచ్చు. తరిపండె జిల్లాలు రెండు, [illegible] జిల్లాలు రెండు, పప్పు [illegible] జిల్లా ఒకటి మొత్తం [illegible] పథకం రిపబ్లిక్ పరచి ఫలితాలు చూసే అవకాశం [illegible]

ముందు ఎడురాష్ట్రాలలో రాష్ట్రాన్ని కొక జిల్లాను ఎన్నుకొని కొత్తపథకం అమలుపరచాలని అనుకొంటున్నారు. మంచిభూమి, చక్కటి నీటి పారుదల సౌకర్యం, ఉత్తమ ఆకర్షణ లున్న రైతులువున్న జిల్లాను ఎన్నుకోవచ్చునట, కొత్తగా నీటిపారుదల సౌకర్యాలు కల్పించిన కొన్ని ప్రాంతాలను కూడా నిర్ణయించవచ్చు. బాగాపనిచేసే సహకార సంఘాలు, పంచాయితీలు అన్నిగ్రామాలకు ప్రాధాన్యమిస్తారు. ఎందుచేతనంటే రైతులకు కావలసిన సామాగ్రి, మున్నగునవి వీటిద్వారా సమకూర్చడం విధాన నిర్ణేతల ఆశయమై వున్నది.

రైతుకుటుంబం వ్యవసాయోత్పాదన శక్తిబట్టి, అది నిర్ణయించుకొన్న వ్యవసాయోత్పత్తి పథకాలుబట్టి ఋణాలు సుంకాలు చెయ్యాలి. ఈ పథకాలకు అవసరమైన సహాయిలను మూడు నెలలు ముందుగా సమకూర్చి సహకార సంఘాలలోకాని, ఇతర సంస్థలలోకాని వుంచాలి, వీటిద్వారా రైతులకు సహాయిలు అందజేసేబాధ్యత ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (సహకారశాఖ) కు, ఆయన సహాయకులకు అప్పగించాలి, బ్లాక్ ఉద్యోగులలో మిగిలినవారు రైతులకు కొత్తపద్ధతులు బోధించడంకంటే కార్యక్రమాలలో నిమగ్నులు కావచ్చు. జిల్లా స్థాయిలో వ్యవసాయాధికారిని, రాష్ట్రస్థాయిలో కార్యక్రమ నిర్వహణాధికారిని, వీరికి సహాయంగా తగు సిబ్బందిని నియమించాలి.

ఇతర కార్యక్రమాలకంటె అధిక ఆహారోత్పత్తి కార్యక్రమానికి ప్రాధాన్యమివ్వాలని పైన పేర్కొన్న సిబ్బంది యావన్మందీ గ్రహించడం అవసరం.

గుంటూరు, అక్టోబరు 16: గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామంలో ఈ నెల 12 వ తేదీ రాత్రి భూమి కంపించింది. పడుకున్నవారు భయపడేట్టు మంచాలు ఊగిసలాడినవి. చేరువలోని, అయిదారు గ్రామాలలోకూడా భూమికంపించింది.

కాంగ్రెస్‌తో పొత్తుకు పి. ఎస్. పి. వైముఖ్యం

విధానాల్లో తేడా ముఖ్య కారణం

బొంబాయి, అక్టోబరు 17: కార్యవిధానాలలోనూ, వాటిని అమలు జరపడంలోనూ ఇదివరకటి అభిప్రాయ భేదాలు అట్లాగే ఉన్నంతకాలమూ కాంగ్రెసుతో సహకరించినంతమాత్రాన దేశానికి ప్రయోజనమేమీ కలగబోదని ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం అభిప్రాయపడినది. పైగా ఇటువంటి పరిస్థితులలో కాంగ్రెసుతో సహకరించితే దేశంలోని విధ్వంసక శక్తులు ఇంకా బలపడి ప్రబల నిరాశా, నిరుత్సాహం ఇంకా ఎక్కువవుతవని తీర్మానంలో వివరించారు.

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయకార్యవర్గం సమావేశాలు నేటితో పూర్తి అయినవి. దేశంలోని రాజకీయపరిస్థితులపై ముసాయిదా తీర్మానాన్ని నేటి సమావేశంలో పార్టీ జాతీయ కార్యవర్గం ఆమోదించింది. బొంబాయిలో నవంబరు మొదటివారంలో జరిగే పార్టీ మహాసభలలో ఈ ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తారు.

దేశంలోనూ, పరిసర దేశాలలోనూ జరిగిన పరిణామాలపట్ల ముసాయిదా తీర్మానంలో ఆందోళన ప్రకటించారు. ఇరుగు పొరుగు దేశాలలో ప్రజాస్వామ్యానికి చెరుపుతెచ్చిన ప్రమాదకర శక్తులు భారత దేశంలోకూడా లేకపోలేదనీ, కృతనిశ్చయులమై అవిరళ కృషిచేయడం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోగలుగు తామనీ, తీర్మానంలో వివరించారు.

ఇంకా ఇట్లా ఉన్నది:

"కొన్ని ముఖ్యమైన విషయాలలో కాంగ్రెసు పార్టీకి ప్రజాసోషలిస్టు పార్టీకి అభిప్రాయభేదాలనేవిఉన్నా, జాతీయత, "సెక్యూలరిజమ్" ప్రజాస్వామ్యం, సోషలిజంవంటి అంశాలలో ఈ రెండుపార్టీలకూ పొందికగా ఉన్నది. కార్యవిధానాలలో ఈ రెండు పార్టీలకూగల తేడాలు కొంతవరకు తగ్గితే తగ్గిఉండవచ్చునుగానీ ఆచరణలో తేడాలుమాత్రం ఇంకా అట్లాగే ఉన్నవి."

తీర్మానంలో 'కొత్తపార్టీ' అని వాడినా ఉద్దేశం స్వతంత్రపార్టీయేనని ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులలో ఒకరు చెప్పారు. కొత్తపార్టీ గురించి ముసాయిదా తీర్మానంలో ఇట్లా ఉన్నది: "తమపార్టీ దేర్పడిన ఫలితంగా సోషలిస్టు పంథాను సవాలుచేసే శక్తులు పటిష్ఠమై, దాదాపు పాతికసంవత్సరాలుగా కాంగ్రెసు ఆదర్శాలుగా ఉంటూవచ్చిన కార్యవిధానాలను చెడగొట్టే మార్గిమూ, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల పరిరక్షణ, దేశంలో లక్షలాది అదృష్టహీనులకు సమానావకాశాలూ, స్వేచ్ఛఅనేవిలేకుండా చేసే ప్రమాదం ఏర్పడుతుంది. ప్రజలకు ఉజ్వల భవితవ్యం రూపొందించాలనే దృఢనిశ్చయానికి ఇది చెరుపు సర్వనాశనం కోరుకొనేవారు మాత్రమే ఈవిశ్వాసాన్ని బదులుకో గలుగుతారు. ప్రజలను పీడిస్తున్న సమస్యలను సోషలిస్టువిధానాలు మాత్రమే పరిష్కరించగలవు."

వ్యవసాయ సహకార సంఘాలనూ, భూస్థితి గరిష్ఠపరిమాణం నిర్ణయించే ఆలోచనలనూ, అదనపు భూమినీ, పాడుకు లాయకీఅయిన బంజర్లనూ భూములులేని పేదలకుఇచ్చే ప్రతిపాదనలనూ తీర్మానంలో సమర్థించారు. పాడుకు లాయకీ అయిన బంజర్లను, భూములులేని పేదలతో ఏర్పాటుచేసే వ్యవసాయ సహకార సంఘాలద్వారా సాగులోకి తీసుకురావాలని తీర్మానంలో సూచించారు. మేనేజింగ్ ఏజెన్సీలూ ఇంతకంటే ఎక్కువ లాభాలను పంచిపెడుతూనే పరిమితినీ రద్దుచెయ్యాలి. ఉత్పత్తిదారులకు గిట్టుబాటుగా ఉండే ధరలను వ్యవసాయోత్పత్తులను నిర్ణయించాలంటూ 12 అంశాల కార్యక్రమాన్ని సూచించారు. సాంఘిక సేవకు విద్యార్థులను వినియోగించాలన్నారు. అవసరమైన అధికారప్రతాలను తెప్పించి విచారణ జరిపించే అధికారాలతో హైకోర్టు జడ్జితో అవినీతి నివారణకు "ట్రిబ్యునల్స్"ను ఏర్పాటు చేయవలసి నదిగా సూచించారు. అడేపనిగా "విలాసభవనాలను" నిర్మించే కృషిని నివారించాలన్నారు.

కాంగ్రెసులో శక్తిహీనత, పాక్షిక దృష్టి, అవినీతి ఫలితంగా ప్రజలలో నిరుత్సాహం ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెసు చెప్పే ఆదర్శాలలోనూ, చేతలలోనూ చాలా తేడాలుంటున్నందువల్ల ఆ పార్టీ కార్యకర్తలలో సే అసంతృప్తి ఎక్కువవుతుందన్నారు.

కమ్యూనిస్టు పార్టీ "విదేశాలపై భక్తితో" వ్యవహరిస్తోందని మళ్ళీ విమర్శించారు.

మహిళల విద్యాభివృద్ధి

ఎస్. ఐ. ఇ. టి. కృషికి సంజీవరెడ్డి ప్రశంస

మద్రాస్, అక్టోబరు. 18: దక్షిణ భారతి విద్యాసంస్థ (ఎస్. ఐ. ఇ. టి.) కృషిని ప్రశంసిస్తూ మహిళలవిద్య అభివృద్ధికి ముఖ్యంగా ఇల్లాంటి సంస్థలే తోడ్పడగలవని ప్రభుత్వం చేయూత ఇస్తుందనీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రన్న చెప్పారు.

తేనాంపేటలోని ఎస్. ఐ. ఇ. టి. స్త్రీల కళాశాల సాంస్కృతిక పుష్పాలకు శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

విద్యారంగంలో ఇతోధికమైన కృషి చేయడానికి వ్యక్తులకు ప్రత్యేక సంస్థలకు విశేషమైన అవకాశం వున్నదని ఈ విధమైన కృషి కొనసాగాలని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఎస్. ఐ. ఇ. టి. నిర్మించిన నాటిక మందిరాన్ని ఆయన మెచ్చుకున్నారు. ఆ సందర్భంలో శ్రీమతి కమలాలక్ష్మిల్ రాధల నృత్య ప్రదర్శనం ఏర్పాటు చేశారు. ఆమె కళాత్మకాన్ని శ్రీ సంజీవరెడ్డి కొనియాడారు.

శ్రీమతి ఫతిమా అక్తార్ స్వాగత వచనాలు పలికారు. ప్రస్తుతం కళాశాల అన్ని తరగతులలో 780 మంది విద్యార్థినులు వున్నారు. పోషకులు జీవితసభ్యుల ఉదారమైన సహాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోడ్పాటు ఆధారంగా ఈ కళాశాల స్థాపించటం జరిగింది. ఇప్పటికి ఈ సంస్థకు 26 లక్షల రూపాయలు ఖర్చు అయింది. కళాశాల సుస్థిరముగా కొనసాగడానికి మరి 26 లక్షల రూపాయలు కనీస పక్షముగా అవసరమనీ ఆ మొత్తము సేకరించటానికి ఈ సంస్కృతిక ప్రదర్శనలు కొంతమటుకు తోడ్పడగలవని శ్రీమతి ఫతిమా అక్తార్ అన్నారు.

సంస్థ కార్యదర్శి శ్రీ సి. ఎ. మహమ్మద్ ఇబ్రహీం వందనసమర్పణ చేశారు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ మధ్యాహ్నం విమానంలో హైదరాబాదు వెళ్లారు.

గ్రామ కరణంపై దౌర్జన్యం

ఒంగోలు, అక్టోబరు 16: ఎండ్లూరు గ్రామ కరణం శ్రీ ఎంధూరి వెంకటదాసయ్యపై ఎవరో దౌర్జన్యం చేసినందున గాయాలు తగిలినవి. ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. చీమకుర్తి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

భద్రకాళి అపహరణ

గూడూరు, అక్టోబరు 15: వీరభద్రాలయంలో ఉన్న భద్రకాళి విగ్రహాన్ని రాత్రివేళలో ఎత్తుకుపోయారు. దీనివిలువ సుమారు రు 600. విశుద్ధ తామ్రంతో తయారుచేసినది. సిద్ధలేశ్వరుల విగ్రహాలు, వెండి సామగ్రులు ఆలయంలో అలాగే ఉన్నాయి. మూలవరులలో ఉన్న వీరభద్రుని వెండి మీసాలు పీక తిలక్రిందులుగా అతికించారు. దర్యాప్తుసాగుతోంది.

బందరులో బహిరంగ సభలో గలభా

బందరు, అక్టోబరు 17: నిన్న సాయంకాలం జిల్లా వెనుకపడినతరగతులసంఘం ఆధ్వర్యాన మునిసిపల్ పార్కులో ఏర్పాటైన బహిరంగ సభ మధ్యలో అధ్యాంతరంగా పరిసమాప్తం కావలసి వచ్చింది. సినిమానటుడు శ్రీ కలంకి వెంకట్రామయ్యకు సన్మానం చేసేందుకని ఈసభ యేర్పాటైనది. శ్రీ ఉదయభీమరాజు అధ్యక్షతవహించారు. పదిహేలకంటే ఎక్కువమందిజనం వచ్చారు. శ్రీ వెంకట్రామయ్య సభకు ఎంతసేపటికీ రాకపోవడంతో ప్రజలకు కోపం వచ్చింది. అంతలో శ్రీ వెంకట్రామయ్య వచ్చారు. అప్పటికే సభలో గలభా ప్రారంభమైనది. కొంచెం ఓపికపట్టవలసినదిగా దూరశ్రవణ యంత్రంద్వారా శ్రీ వెంకట్రామయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సర్దికూర్చో పెడదామని పోలీసులు యత్నించారు. ఇట్లా లాభంలేదన్న శ్రీ వెంకట్రామయ్య సభలోంచి వెళ్ళిపోయినారు. దీనికంతటికీ సభను ఏర్పాటుచేసినవారినే ప్రజలు దుయ్యబడుతున్నారు. (స్వ. వి.)

ఇప్పుడు ఋజువయినదన్నారు.

భారత పాకిస్తాన్ దేశాలమధ్య ఆవేశావేషాలు కొంతవరకూ తగ్గినందున ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం సంతృప్తి ప్రకటించి పరిస్థితి ఇంకా మెరుగుపడుతుందని ఆశించింది.

ఆగ్నేయాసియా, పశ్చిమ ఆసియా దేశాలమధ్య ఆర్థిక సహకారం పెంపొందించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం అవసరమని సూచించారు. ఇటువంటి యేర్పాటు, ఆయాదేశాల ఆర్థికాభ్యుదయానికి దోహద పడుతుందని వివరించారు.

ధరలు తగ్గింపబడినవి

మేము తయారుచేయు యీ క్రింద వివరించిన సబ్బులకు ధరలను తగ్గించితిమని ప్రకటింప మిక్కిలి సంతసిస్తున్నాము. వెల తగ్గింపబడిన ఒక్కొక్క సబ్బుయొక్క చిల్లర ధర వివరములు:

501 బార్ సబ్బు
పెద్దది ... రు 1-28

501 స్పెషల్
పెద్దది ... రు 0-38

అమ్మకపు పన్ను యితర స్థానిక పన్నులు ఉన్నచో అవి యిందులో చేరవు.

(ఈ భాగము కత్తిరించి అవసరమైనప్పుడు చూచుకోండి.)

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

బి.ఒ.ఎ.సి.

కామెట్ 4

మొదటి తరగతి లేక టూరిస్టు

కరాచీ
బహ్రీన్
తెహ్రాన్
బీరట్
రోమ్
జూరిచ్
ఫ్రాంక్‌ఫర్ట్
లండన్

బి.ఒ.ఎ.సి. చే నియమింపబడిన మీ ట్రావెల్ ఏజెంటుతో గాని లేక కాంటాస్, కంకర్తా, ఢిల్లీ, మరియు మద్రాసులందున్న బి.ఒ.ఎ.సి. ఆఫీసుతోగాని సంప్రదించండి.

ప్రపంచమంతటా బి.ఒ.ఎ.సి.

B·O·A·C

మీ యెడల మంచి శ్రద్ధ వహించును.

క్వాంటాస్, ఇ.ఎ.ఎ., ఎమ్.ఇ.ఎ. మరియు టి.ఇ.ఎ.ఎల్. తో చేరి బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్‌వేస్ కార్పొరేషన్.

మిక్కి మౌసూ, మిత్రులూ ★ వాల్ట్ డిస్నీ



నేషనల్-ఎక్కో వారము
18వ. అక్టోబరు నుండి 24వ. అక్టోబరు వరకు

ఈ పండుగ కాలములో...
ఒక దివ్యమైన

నేషనల్ ఎక్కో
రేడియోతో
మీ యింటిని సంగీతముతో
కలకలలాడేలా
చేసుకోండి



ఈ పండుగ కాలములో మీ కుటుంబములోని వారు ఏళ్ల తరబడి ఆనందించేలా ఒక కానుకను యివ్వండి. వారికి ఒక చక్కని ఆల్-వేవ్ నేషనల్-ఎక్కో రేడియోను కానిపెట్టండి! దానితో ఎంతో తక్కువ ఖర్చులో మీ కుటుంబములోని ప్రతి ఒక్కరు గంటల తరబడి సంగీత కార్యక్రమములను విని ఆనందించగలరు.

ప్రతి ఒక్కరు కొనగలిగేలా వివిధ ధరలలో అందమైన ఆల్-వేవ్ నేషనల్-ఎక్కో రేడియోలు దొరకుతాయి. ఈ క్రింద చూపబడిన మోడలుల నుండి మీకు నచ్చిన మోడలును దగ్గరలోనున్న నేషనల్-ఎక్కో వ్యాపారివద్ద నేడే ఎన్నుకోండి!

మోడలు యు.-717: 7 వాల్వులు, 7 బ్యాండుల ఎసి/డిసి సెట్. గోధుమ రంగు పవర్‌ఫుల్ బ్యాటరీ సెట్. రు. 260/- పేమెంట్ క్రింద, పిలి లేక అతవల్పు రంగులలో రు. 280/-



మోడలు బి.-717: 7 వాల్వులు, 7 బ్యాండుల పై బ్యాటరీ సెట్. గోధుమ రంగు పవర్‌ఫుల్ బ్యాటరీ సెట్. రు. 260/-; పేమెంట్ క్రింద, పిలి లేక అతవల్పు రంగులలో రు. 280/-



మోడలు 722: 6 వాల్వులు, 6 బ్యాండుల. మోడలు ఎ.-722 ఎసి/డిసి సెట్; మోడలు యు.-722 ఎసి/డిసి సెట్. రు. 335/-



మోడలు బి.-722: 6 వాల్వులు, 6 బ్యాండుల పై బ్యాటరీ సెట్. రు. 335/-



మోడలు 730: 6 వాల్వులు, 6 బ్యాండులు, 'మేగ్నెట్-బ్యాండ్' ట్యూనింగ్. మోడలు ఎ.-730 ఎసి/డిసి సెట్; మోడలు యు.-730 ఎసి/డిసి సెట్. రు. 495/-



మోడలు ఎ.-731: 7 వాల్వులు, 6 బ్యాండుల ఎసి సెట్. ఎంతో గ్రాన్యమైన రంగు. ట్యూన్డ్ ఆర్.ఎఫ్. స్టేజ్. పేవర్-ఎక్కో రేడియోలలో మేటి అతవల్పది రు. 625/-

అన్ని ధరలూ నెట్. పన్నులు అదనము. ఒక సంవత్సరమూ గ్యారంటీ

నేషనల్ ఎక్కో
రేడియోలు శ్రేష్ఠమైనవి
—అవి మాన్‌మానైజ్ చేయబడినవి

జెనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
ఓల్డ్ హౌస్, బొంబాయి 1 • 8 డుడన్ స్ట్రీట్, కలకత్తా 13
ఫ్రేజర్ రోడ్, పాట్నా • 1/18 మౌంట్ రోడ్, మద్రాసు
36/79 సిల్వర్ జూబ్లీ పార్క్ రోడ్, బెంగుళూరు • తోగ్గియాన్ కాంపౌండ్, దరియా చౌక్, ఢిల్లీ • రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు

GRA. 9567

ఆసియా ఫ్రికా రాజ్యాలనాయకత్వం

భారత్‌తో జపాన్ పోటీ

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 16: సమితి ఆర్థిక సామాజిక సంఘ సభ్యత్వానికి ఆరుసార్లు బాలెట్ జరిగి చివరకు భారతదేశం ఉపసంహరించుకున్న తర్వాత జపాన్ నెగ్గవచ్చునని, ఆసియా ఆఫ్రికా రాజ్యాలవర్గం నాయకత్వానికి భారతదేశంతో జపాన్ పోటీ పడుతున్నట్లు అమెరికన్ పత్రికలు వ్రాశాయి.

ఆసియా ఆఫ్రికా రాజ్యాల వర్గానికి తమ నాయకురాలని భారతదేశం ఎన్నడూ అనుకోలేదని చెప్పడం మినహా, భారతీయ వర్గాలు అమెరికన్ పత్రికల వ్రాతలపై ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదు.

జపాను భద్రతామండలిలో రెండేళ్ల పాటు సభ్యురాలుగా ఉన్న తర్వాతి కూడా, జపాన్‌ను అమెరికా గట్టిగా బలపరస్తున్నదంటే, ఉభయ దేశాల సంబంధాలను దృష్టిలో పెట్టుకొని ఈ పని చేస్తున్నట్లుకాదా అని ఆసియా ఆఫ్రికా వర్గానికిచెందిన ఒక ప్రతినిధి అన్నారు. సంధి ఒప్పందాన్ని సవరించుకోడానికి ఉభయ దేశాలు ఇంకా చేరమాడుతుంటున్నాయని, సమితి ఉపసంఘ సభ్యత్వం విషయంలో జపాన్‌ను బలపరచినట్లయితే, సంధి ఒప్పందం సవరణలపై అదేశంలో చెలరేగే అసంతృప్తిని నివారించవచ్చని అమెరికా భావిస్తుందని ఆయా ప్రతినిధి అన్నారు.

జనరల్ శ్రీనగేష్

సరిహద్దుప్రాంతంలో పర్యటన

షిల్లాంగ్, అక్టోబరు 16: ఈశాన్య సరిహద్దుప్రాంతంలో మూడురోజులు పర్యటించడం నిమిత్తం అస్సాం గవర్నర్ జనరల్ శ్రీ నగేష్ రేపు యిచ్చట నుంచి బయలుదేరనున్నారు.

సరిహద్దులోని నూలుసేరి డివిజన్ ప్రధాన కార్యాలయంకలజిరోను కూడా ఆయన సందర్శించదలచారు. అక్కడి మనదళాలు వెనుకకు తిరలిపోవాలని చైనావారు హెచ్చరించి వున్నారట. అక్కడి తాజాపరిస్థితి గురించి సైనికాధికారులతోను, పౌర అధికారులతోను చర్చిస్తారు. 27, 28 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే గవర్నర్‌ల వార్షిక సమావేశంలో పాల్గొంటారు.

మైసూర్ ఎలెక్ట్రో కెమికల్ వర్క్స్

బెంగుళూరు, అక్టోబరు 15: భారత ప్రభుత్వ రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి శనివారం బెంగుళూరు, రాజాజీ నగరంలోని మైసూర్ ఎలెక్ట్రో కెమికల్ వర్క్స్ లిమిటెడ్ వారి కర్మాగారమును దర్శించారు. ఈ కంపెనీ 'మెక్' బాటరీలను తయారు చేస్తున్నారు. దక్షిణ రైల్వే ఉన్నతోద్యోగులు, ప్రముఖ పౌరులు ఉపమంత్రి వెంట వున్నారు. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. యస్. అయ్యర్ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి మంత్రికి స్వాగతము ఇచ్చి కర్మాగారాన్ని చూపించారు. ఇంజినీరు మహాదేవ అయ్యర్ కర్మాగారంలో బాటరీ నిర్మాణం గురించిన వివరాలను ఉపమంత్రికి వివరించారు. కర్మాగారం అభివృద్ధిని చూచి మంత్రి సంతృప్తిని వెల్లడించారు.

బాలికలలో విద్యాభ్యాసం ప్రోత్సహించే నవీనపద్ధతులు

ఉపకార వేతనాలు, హాజరుబహుమానాలు ఏర్పర్చాలని శ్రీమతి దుర్గాబాయ్ సూచన

జాతీయ మహిళా విద్యామండలికి కేంద్ర విద్యామంత్రి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబరు 16: "ప్రస్తుతి అంచనాల ప్రకారం పదునొక్కటవ బాలికల సంఖ్య 10 సంవత్సరాలకు 5% పెరుగుతున్నది. ఈ లెక్కన బాలబాలికలలో విద్యా వ్యాప్తి సమానంగా జరగడానికి 150 సంవత్సరాలు పడుతుంది. ఇంతకాలం వేచి ఉండటం సాధ్యంకాదు." అని జాతీయ మహిళా విద్యామండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ నేడు ఇక్కడ మండలి ప్రథమ సమావేశంలో అన్నారు.

సమావేశాన్ని కేంద్ర విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీమాలి ప్రారంభించారు.

పురాతన పద్ధతులను ఆచారాలను త్రోసిపుచ్చి బాలికలలో విద్యావ్యాప్తికి కృషి చేయటం అవసరమనీ, ఇందువల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలనీ శ్రీమతి దుర్గాబాయ్ చెప్పారు. ఆమె ఇంకా ఇలాఅన్నారు: "గ్రామాలలో ఏర్పాటుకానున్న ప్రాథమిక పాఠశాలలలో బాలికలను చేర్పించటమే. తృతీయ ప్రణాళిక కాలంలో వెంటనే చేయవలసిన పని ఇందుకు బాలికలు విద్య విషయంలో ప్రజలకు గల దురభిప్రాయాలను తొలగించాలి. బాలికలు భావి జీవితానికి వినియోగపడే విధంగా విద్యావిధానంలో మార్పులు చెయ్యటం కూడా ముఖ్యం. యుక్తవయస్సు వచ్చిన బాలికలు పాఠశాలలకు వెళ్ళకుండా నిరోధించే కుటుంబ పరిస్థితులను ఎదుర్కొటంతోపాటు, విద్యార్థినులకు ఉపకార వేతనాలు, హాజరు బహుమతులు మొదలైనవి ఏర్పాటుచేసి ప్రోత్సహించాలి. నిర్బంధ విద్యాశాసనాలు చేయడంకంటేను, జరిమానాలు విధించటంకంటేను దీర్ఘకాలంలో ఇవి ఎక్కువ ఫలితాలను సాధిస్తాయని నా అభిప్రాయం."

మహిళల విద్యను ప్రస్తావించి, రాజ్యాంగంలో స్త్రీ, పురుషుల సమానతను గుర్తించినంతి మాత్రంచేత ఆశయసిద్ధి కలుగదని శ్రీమతి దుర్గాబాయ్ చెప్పారు. "స్త్రీపురుషులలో ఒకరు ఇంకొకరిపై ఆధారపడవలసి వచ్చినకాలం నిజమైన సమానత సిద్ధించదు. ఈ ఆశయం సాధించాలంటే ప్రతిస్త్రీ స్వయంశక్తిపై ఆధారపడి బ్రతుకగలిగేట్లు చెయ్యటం అవసరం" అని ఆమె అన్నారు.

డా॥ శ్రీమాలి తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు: "మహిళల విద్యావ్యాప్తికోసం ఖర్చుచేసే డబ్బు సద్వినియోగం అవుతుంది. విరికి కృషి సృజనాత్మకమైనది. అయితే గతంలో కొన్ని సాంఘిక గురుతుల ప్రాయాల ప్రభావంవల్ల మహిళల విద్యాప్రాముఖ్యాన్ని గుర్తించటం జరుగలేదు. సంఘసేవకులు, విద్యావేత్తలు ఇప్పుడు ముందుకువచ్చి ప్రజలకు దీని ప్రాముఖ్యాన్ని వివరించాలి."

దక్షిణ ధ్రువ మండలం

అమెరికా ప్రతిపాదన

వాషింగ్టన్, అక్టోబరు 15: దక్షిణ ధ్రువమండలాన్ని కేవలం శాంతి ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలనే సిద్ధాంతానికి అమెరికా అంకితమై ఉన్నదని విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్ నేడు ఇక్కడ చెప్పారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ప్రతిపాదనపై ఏర్పాటుచేసిన దక్షిణ ధ్రువమండల సమావేశం నేడు ప్రారంభమైనది. 12 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ప్రతినిధులకు స్వాగతమిస్తూ శ్రీ హెర్టర్ ఇలా అన్నారు:

"దక్షిణ ధ్రువమండలంలో శాస్త్రీయ పరిశోధన సాగించడానికి సంపూర్ణమైన స్వేచ్ఛ ఉండడం అవశ్యకం. అంతేకాని రాజకీయ సంఘర్షణలకు ఆస్కారం కలుగకూడదు.

"ఈ సమావేశంలో పాల్గొంటున్న కొన్ని దేశాల శాస్త్రజ్ఞులు సఫలీన కృషి ఫలితంగా విశాలమైన ఆమండలంలో శాంతి సహకారాలు నెలకొనేటట్లు చేసే కొన్ని సిద్ధాంతాలను చట్టబద్ధం చేయడానికి అవకాశం ఉన్నది.

దక్షిణ ధ్రువమండలంలో శాంతియుతమైన పరిస్థితులు నెలకొల్పడానికి ఆయుధాలను నిషేధించడానికి తగిన ఒప్పందం రూపొందించడానికి ప్రతినిధులు కృషిచేస్తారు. బ్రిటన్ అమెరికా ఫ్రాన్స్, రష్యా ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, దక్షిణాఫ్రికా, ఆర్జెంటీనా, చిలీ, బెల్జియమ్, జపాన్, నార్వేదేశాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

విమానాలుఢీకొనగా పడిన అణ్వస్త్రం

ప్రేలకు[illegible]

వాషింగ్టన్, అక్టోబరు [illegible] బి-52 స్టాటోఫోర్ట్రెస్ విమానం [illegible] పెట్రోల్ రవాణా విమానము [illegible] ఢీకొనగా వ్యాపించిన మంటలు [illegible] మైళ్ళ దూరంవరకు కన్పించినవి. మొదట టెక్సాస్‌లోని హెడ్రోజన్‌బాంబును [illegible] మారుమూల ప్రదేశంలో [illegible] నుగొన్నారు. అదిఉన్ని పెట్రోలుగిలి పోవడంవల్ల రేడియో ధార్మికశక్తి ప్రసరించడంవంటి ప్రమాదాలు జరగలేదని అధికారికత్వా తెలియవచ్చింది.

విమానాలుగనక పీథిలో ఢీకొన్న ఫలితంగా కనీసం నలుగురు మరణించారు. స్ట్రాటోఫోర్ట్రెస్ వైమానికులు నలుగురు, ప్రమాదావతిరం, పారాచూట్‌లలో దిగిపోయినందున వారికి బలమైన గాయాలు తగలలేదు.

3 వ ప్రణాళికకు విదేశీ సహాయం

షరతులు పనికిరావని మొరార్జీ స్పష్టీకరణ

శాన్‌ఫ్రాన్సిస్కో, అక్టోబరు 16: భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న స్థానిక కైలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ "మాతో చేసే ఆర్థిక సహాయాన్ని మేము అంగీకరించము" అని స్పష్టం చేశారు. "మీరు (అమెరికా) గాని, వారు (రష్యా) గాని మాకు చేసే సహాయానికి ఎలాంటి షరతులు పెట లేరు" అనికూడా అన్నారు.

భారత తృతీయ పంచవర్ష ప్రణాళికకు పశ్చిమ దేశాలనుంచి మరింత హెచ్చుగా సహాయం కావాలని అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన చర్చలలో తాను ఆర్థిక సహాయాన్ని ఎవ్వరి నుంచి కోరలేదని వివరించారు.

"చైనాపట్ల భారతదేశానికి ఇంకా మిత్రభావం వుంటుంది. అయితే ఆ స్నేహం నిలుపుకోడానికిగాను మాకు ప్రధానమైనదేమో వదులుకోనడం జరగదు" అనికూడా ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రష్యా ప్రధాని అమెరికా పర్యటన వల్ల శాంతిస్థాపనకు సహాయం జరిగిందని, అగ్రరాజ్యాల అధినేతల సమావేశంవల్ల ప్రపంచానికి హెచ్చు సహాయం జరగగలదనికూడా శ్రీ మొరార్జీ చెప్పారు.

కాంగోలో "గెరిల్లా పోరాటం"

30 మంది దుర్మరణం

బులాబర్గ్, బెల్జియన్, కాంగో, అక్టోబర్ 16: మధ్య బెల్జియన్ కాంగోలోని కాసై రాష్ట్రీయులు తాకండె జాతివారు బలూబా జాతివారిపై "గెరిల్లా పోరాటం" సాగిస్తున్నారు. బరిసెలు, విషపుమందులు గల బాణాలు, నాటుతుపాకులు ధరించిన లుతాతేకవారు బలూబా తెగవారి కుటీరాలు వెయ్యికి పైగా తగులబెట్టినారని, ఘర్షణలలో 30 మంది మరణించారని తెలుస్తున్నది. లుతాతా జాతివారు పౌరుషవంతులని పేరు. మంగళవారం రాత్రి పై రెండు తెగలకు సంఘర్షణలు ప్రారంభమైనవి.

గుజరాత్‌లో 12 వెల ఇళ్లు నేలమట్టం

గతవారం వరదల ఫలితం

రాజకోట, అక్టోబరు 16: ఈ జిల్లా [illegible] అస్సాంజట్లకు [illegible] కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వజుభాయ్ షా నేడు ఇక్కడ చెప్పారు.

నేడే చూడండి!
శ్రీ వేంకట రమణా వారి
బాలనాగమ్మ
దర్శకత్వం...వేదాంతం రాఘవయ్య
త్రీ నేషనల్ అల్టు విక్టర్స్ రిలీజ్

సన్‌లైట్
ధర తగ్గినది

బిట్టలు ఉతికే మీ అభిమాన వస్త్రాలు సన్‌లైట్ మరియు వీల్ తరగు తగ్గినవి అని హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారు సంతసముతో ప్రకటించుచున్నారు.

	పెనుకటి ధర	కొత్త ధర
సన్‌లైట్	38 న.పై	37 న.పై
వీల్ బార్	రు. 1.31	రు. 1.29

ఈ ధరలు ఆంధ్రాయ మరియు స్థానిక పన్నులు గా!



హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్, బొంబాయి

మీ దంత వైద్యుడు
మీతో ఇలా చెప్పాను
'కొలినోస్ ప్లాన్'
అంటే ఆత్యారోగ్య
వంతమైన పళ్లు

3 శుభ్రపరచే పదార్థములతో గూడియున్న కొత్త సూత్రముగల
కోలినోస్ సూపర్‌వైట్ డెంటల్ క్రీమ్ శుభ్రపరచుచూ, కాపాడును!

ఇది కొత్తది! ఇది జాలా బాగుంది! పిండుటేకనగా కోలినోస్ సూపర్‌వైట్ డెంటల్ క్రీమ్‌యొక్క అధిక సుతుగుతో మూడూ రెండింటి బదులు 3 మూడు శుభ్రపరచే పదార్థములు వున్నవి. పళ్లను ఈ అదనపు శుభ్రపరచే పదార్థముతో రోమువల్ల కొన్నిలలో అతుక్కొనియుండు ఆహార పదార్థములు గుణవంతముగా తొలగింపబడును — మరియు పళ్లు సహజమైన అతి తెల్లగాను, మిక్కిలి మెరుపుగాను వుండును. ఇంకే టూత్ పేస్టుకు మీకు ఇంత కంటె ఎక్కువే గుణమివ్వదు

కోలినోస్ పండ్లను ఆరోగ్యంగా వుంచును

ఏ కోలినోస్ ప్లాన్
మీ పళ్లకు ఆత్యారోగ్యము నిచ్చును
మీ దంతవైద్యుని అడగండి.

1 కోలినోస్ సూపర్‌వైట్ డెంటల్ క్రీమ్ అరఅంగుళం మాత్రమే తడి టూత్ బ్రష్ మీద వేసి ఉపయోగించండి.
2 మీ పళ్లను రెండు నిమిషములు ఉదయమున మరియు రాత్రి తోమకోండి. అన్ని వైపులనుండిను బాగుగా తోమవల్లు చూడగా చూచుకోండి.
3 కొన్నిటికి నరిగినంత మొత్తమాత్రమైన, అతుక్కొనియుండు ఆహార పదార్థములను తొలగించుటకు బ్రష్‌తోనే శుభ్రపరచుట రాజా మంచిది.
4 సామాన్య పరిశీలన కోసం కనీసం పాలుకు రెండు సార్లు మీ దంతవైద్యుని వద్దకు వెళ్లండి.

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

చైనా రైతుల ఆహార ధాన్యాలకు హెచ్చు ధరలు

అధికోత్పత్తికి అనువుగా

కమ్యూనిస్టు ప్రభుత్వం చర్య

పెకింగ్, అక్టోబరు 16: చైనా రైతులను అధికోత్పత్తికి ప్రోత్సహించడానికి గాను, రైతులు ప్రభుత్వానికి స్వాధీనపరచే కొన్నిరకాల ఆహార ధాన్యాలకు తాము హెచ్చు ధరలను చెల్లించగలమని కమ్యూనిస్టు చైనా ప్రభుత్వాధికారులు నేడు ప్రకటించారు.

ఇలా హెచ్చుధరల చెల్లింపువల్ల ప్రభుత్వానికి పెరగగల ఖర్చులో కొంతభాగం, దుకాణాల అద్దెరేట్లు పెంచడంద్వారా ప్రజలనుంచి వసూలు చేయగలరని కూడా ప్రభుత్వం నేడు ప్రకటించిన ఇందుకు సంబంధించిన ఉత్తరువులలో వుంది. ప్రభుత్వం చెల్లించే హెచ్చుధరల మేరకు ఆహార ధాన్యాల చిల్లరధరలు పెరగవని, కొనాగుడుకొనాణదారులకు నెలసరిని మిగిలే మొత్తాలు తగ్గిపోగలవని పెకింగ్ పత్రికలు నేడు వ్రాశాయి.

రైతుల ధాన్యాలకు హెచ్చుధరలు అన్ని రాష్ట్రాలలోను, సమానరేట్లలో వుండవు. చైనాలోని 25 రాష్ట్రాలలోను 18 రాష్ట్రాలలో తానుకోరే చిక్కుళ్లకు (సోయాబీన్స్) మూటికి ఏడున్నరవంతులు హెచ్చుధర చెల్లిస్తారు. వీటిలో పెకింగ్, మాంగ్ హై వంటి పెద్దనగరాలు కూడా వున్నాయి. చైనాలో చిక్కుళ్ళ ఉత్పత్తి గతి ఏడాదికంటె తగ్గడమే ఈ ధర పెంచడానికి కారణమట; పోతే 18 రాష్ట్రాలలో బటానీగింజలకు ఇప్పటికంటె మూటికి 12 వంతులు హెచ్చుగా చెల్లిస్తారు. గత ఏడాదికంటె ఈఏడు ఉత్పత్తి కూడా తగ్గిందట.

కొన్ని ప్రాంతాలలో చెరుకు, చక్కెర గుంపలకు, మాంసానికి విని యోగపడే ఆవులకు, ఎడ్లకు కూడా హెచ్చుధర చెల్లిస్తారు.

చిక్కుళ్ళనుంచి, బటానీగింజల నుంచి తీసిన నూనెలను చైనాలో వంటకాలకు వినియోగిస్తారు: ఇప్పుడు ఈ నూనెల ధరలు పెరుగుతాయి. అయితే పప్పుల తగ్గింపుద్వారా చిల్లర ధరలలో హెచ్చు పెరుగుదల నివారిస్తున్నారు. అలాగే పశువులను హెచ్చు ధరకు ప్రభుత్వం ఖరీదుచేసిన ప్రాంతాలలో మాంసం చిల్లర ధరనుకూడా మార్పు చేస్తారు. చెక్కెరధరలో మాత్రం మార్పు వుండదట.

ఇలా ధరలుపెరిగిన సరుకుల సప్లయిలో రేషనింగ్ కూడా ప్రవేశపెడుతున్నారు. ఈ ఏడాది చైనాలో చక్కెర, మాంసం కొరత హెచ్చుగా కలదట.

గత కొన్ని సంవత్సరాలుగా చెరుకు, దుంపనూనె పంట ఉత్పత్తి పెరిగినా అవి ప్రజల అవసరాలకు సరిపోవడం లేదని, కనక వీని అధికోత్పత్తికి రైతులను ప్రోత్సహించడానికిగాను ప్రభుత్వము ఇప్పుడు తాను చెల్లించే ధరలను పెంచిందని కమ్యూనిస్టు పార్టీ పత్రిక "పీపుల్స్ డైలీ" నేడు వ్రాసింది

చైనా ఉత్పత్తిచేసున్న నుంగులలో పెన్సిలిన్, స్ట్రెప్టామైసిన్ ధరలను నూడుబవంతుకు తగ్గించి పట్టుగా నిర్ణయించారు. ఈ విధానికంటె నేడు ప్రకటన చేశారు కూడా.

బొంబాయిరాష్ట్ర విభజన సమస్య

కమ్యూనిస్టుల వైఖరి

బొంబాయి, అక్టో 16: మహారాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం, బొంబాయి రాష్ట్రవిభజన సమస్యపై సంయుక్త మహారాష్ట్ర సమితి పార్లమెంటరీబోర్డు చేసిన తర్మానాన్ని సమర్థించి తీర్మానించింది. భాషల రీత్యా మెజారిటీవర్గాలకుగల హక్కులన్నింటికీ గ్యారంటీ వుండగలదని హామీని యిచ్చింది. భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల నిర్మాణం జరిగేవరకు సమితి పోరాటాన్ని విరమించరాదని కూడా స్పష్టం చేసింది. సమితి కార్యదర్శి, ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషీ స్వయంగా ప్రధాని నెహ్రూను కలుసుకొని, బొంబాయి విభజనను గురించి వ్యక్తిగతంగా చర్చలు జరపడాన్ని కార్యవర్గం విరసించింది కూడా.

కేరళలో పరిస్థితి

ఎన్నికలకు అనువుగా లేదని

కమ్యూనిస్టుల తీర్మానం

ఎర్నాకులం, అక్టోబరు 17: కేరళలో రాష్ట్రపతి పరిపాలన, ఎన్నికలు న్యాయంగా, స్వేచ్ఛగా జరగటానికి తగిన ప్రశాంతి పరిస్థితులను ఏర్పరచలేకపోయిందని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది.

ప్రజల ప్రాథమిక స్వత్వాలను హరించేందుకు కమ్యూనిస్టు వ్యతిరేక వర్గాలు చేసే యత్నాలు ఫలించకుండా చేయటానికి గట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను ఈపార్టీ కోరింది.

రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడేటందుకు ఈపార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జరుపుతోన్నట్లు తీర్మానంలో వుంది.

వారంరోజుల సమావేశం చివరలో నేడు ఈ తీర్మానం చేసింది.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St. Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21749; Hyderabad 5703.